RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

## గ్రామాలలో అభివృద్ధికి కృషి చేస్తా

ఆదిలాబాద్, డిసెంబర్ 6(జి.ఎన్.ఎస్): ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను బోథ్ మండలం నాగపూర్ గ్రామస్తులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామానికి రోడ్డు, గ్రామపంచాయతీ బిల్డింగ్ మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీధర్ రెడ్డి, స్వామి, కోవ మంకు, ప్రభాకర్, భీంరావ్ తదితరులున్నారు.

# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్మన్

ఖమ్మం, డిసెంబర్ 6(ఎ.ఎం.ఎస్): నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో మంజూరైన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు ప్రారంభించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏడాది కాలంలో నియోజకవర్గానికి అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సంపుటి : 12 || సంచిక : 180 || ఆదిలాబాద్ || శనివారం, డిసెంబర్ 07, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ప్రయాగరాజ్ కుంభమేళా ఆహ్వానాన్ని అందించిన ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య

# ఆరు కాదు.. నూట అరవై

- తొలి ఏడాదిలోనే మార్పు మొదలైంది
- గ్యారంటీలకు మించిన ప్రజోపయోగ పనులు
- నిరంతరం ముఖ్యమంత్రి సమీక్షలు.. సమావేశాలు
- రోజుకో వినూత్న ఆలోచనతో అడుగులేసిన ప్రజా ప్రభుత్వం



హైదరాబాద్ : ఆరు నూరైంది.. మార్పు మొదలైంది. ప్రజలకు ఇచ్చిన మాటను ప్రజా ప్రభుత్వం నూటికి నూరు పాళ్లు నిలబెట్టుకుంది. తొలి ఏడాది లోనే సుస్థిర ప్రజాస్వామిక పాలనతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టింది. అధికారం చేపట్టినప్పటి తొలి రోజు నుంచే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లో తెలంగాణ సమ్మిళిత అభివృద్ధికి నిరంతరం సమీక్షలు... సమావేశాలు నిర్వహించారు. కేవలం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలకే పరిమితం కాకుండా దాదాపు 160 వినూత్న కార్యక్రమాలను చేపట్టింది. ప్రజా సంక్షేమం... అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకో వినూత్న ఆలోచనతో వీటికి శ్రీకారం చుట్టారు. పదేండ్ల విధ్వంసపు ఆనవాళ్లను చెరిపేసి తెలంగాణ పునర్వైభవాన్ని కొనసాగిస్తూనే.. అన్ని రంగాల్లో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చింది. తెలంగాణను ది ఫ్యూచర్ స్టేట్గా.. హైదరాబాద్ను ఫ్యూచర్ సిటీగా ప్రపంచానికి పరిచయం చేసేందుకు ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం తొలి ఏడాదిలోనే ఫలితాలను సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తటంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. తొలి ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలతో ప్రజా ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చింది. ఫలితంగా తెలంగాణలో నిరుద్యోగిత శాతం తగ్గుముఖం పట్టడం విశేషం. జాతీయ స్థాయిలో కేంద్ర గణాంక శాఖ నిర్వహించిన లేబర్ ఫోర్స్ సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. గత ఏడాది 2023 జులై నుంచి సెప్టెంబర్ వరకు నిరుద్యోగ రేటు 22.9 శాతం ఉంటే.. ఈ ఏడాది 2024 జులై నుంచి సెప్టెంబర్ వరకు 18.1 శాతానికి చేరింది. విడుదల చేసిన . ఈ వానాకాలంలో ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలబడింది. 67 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తే.. 153 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి కావటం విశేషం. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశమందరి దృష్టిని ఆకర్షించింది. దేశాభివృద్ధిలో రాష్ట్రం కీలక పాత్ర పోషిస్తుందని ఇటీవలే కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ వెల్లడించింది. జీఎస్డీపీ వృద్ధిలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ టాప్లో ఉందని... ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ దాదాపు రూ. 15.52 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. ప్రజా పాలన విజయోత్సవాల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు గత ఏడాది డిసెంబర్ నుంచి ప్రభుత్వం చేపట్టిన 160 వివిధ అభివృద్ధి, సంక్షేమ వినూత్న పథకాలన్నీ వేటికవే ప్రత్యేకతను చాటుకున్నాయి.

1. మహాలక్ష్మి%ొ%ఆర్టీసీ బస్సుల్లోమహిళలకు ఉచిత ప్రయాణం. సగటున రోజుకు 30 లక్షల మంది మహిళా ప్రయాణికులకు లబ్ధి. రూ. 1500 కోట్ల ఆదా.
2. రూ. 500 కే గ్యాస్ సిలిండర్.. మహిళల వంటింటి కష్టాల నుంచి విముక్తి. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలకు లబ్ధి
3. గృహ జ్యోతి.. 200 యూనిట్ల వరకు విద్యుత్తు వాడే గృహాలకు ఉచిత కరెంట్. అరకోటి కుటుంబాలకు లబ్ధి.
4. ఇందిరమ్మ ఇండ్లు.. గూడు లేని నిరుపేదల సొంతింటి కల. నియోజకవర్గానికి 3500 ఇండ్లు. ఒక్కో ఇంటికిరూ. 5 లక్షల చొప్పున తొలి ఏడాదిలోనే 4.50 లక్షల ఇండ్ల మంజూరు.
5. లబ్ధిదారుల ఎంపిక, నిధుల మంజూరు కోసం %×చీణ×=ూవీహీూ ×చీణూఖ% మొబైల్ యాప్ ప్రారంభం.
6. చేయూత.. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం. రూ. 5 లక్షల పరిమితి రూ. 10 లక్షలకు పెంపు. 91 లక్షల కుటుంబాలకు లబ్ధి. ఏడాదికి రూ. 484 కోట్ల అదనపుభారం. గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ. 670 కోట్ల చెల్లింపు.
7. ఉద్యోగ సంక్షేమం.. ప్రతి నెలా ఒకటో తారీఖున జీతాలు
8. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు ఈహెచ్ఎస్ స్కీమ్లోమార్పులు
9. ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీ యూనివర్సిటీల ఉద్యోగులకు 5 శాతం ఐఆర్.
10. పెండింగ్లో ఉన్న అయిదు డీఏల్లో ఒక డీఏ మంజూరు11. ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్మెంట్. 12. ఆర్టీసీలో 557 కారుణ్య పోస్టులు భర్తీ
13. ఆర్టీసీలో ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు రూ. కోటి ప్రమాద బీమా.
14. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ లో అందుబాటులోకి వచ్చిన 251 ఎలక్ట్రిక్ బస్సులు. 15. రెండేళ్లలో అందుబాటులోకి రానున్న 2800 ఎలక్ట్రిక్ బస్సులు. 16. పెద్దపల్లి, ఏటూరు నాగారంలో కొత్త ఆర్టీసీ డిపోల మంజూరు.
17. జీ.ఓ. 317, 46లపై కేబినెట్ సబ్ కమిటీలు. బదిలీలకు ఆమోదం18. సింగరేణి ఉద్యోగులకు రూ. కోటి ప్రమాద బీమా. 19. సింగరేణి కార్మికులకు పండుగ కంటే దసరా, దీపావళి బోనస్ చెల్లింపు. 20. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ 21. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల వినతులపై త్రిసభ్య కమిటీ. 22. వైద్య రంగం.. కొత్తగా 8 ప్రభుత్వమెడికల్ కాలేజీల ఏర్పాటు. ఒక్కోకాలేజీలో 50 చొప్పున, మొత్తం 400 ఎంబీబీఎస్ సీట్లు.
23. 17 నర్సింగ్ కాలేజీలు. ఒక్కోకాలేజీలో 60 సీట్లు. మొత్తం 960 బీఎస్సీ నర్సింగ్ సీట్లు.
24. 28 పారా మెడికల్ కాలేజీల ఏర్పాటు. 1680 మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు.
25. గోషామహల్లో 32 ఎకరాల విస్తీర్ణంలో కొత్త ఉస్మానియా హాస్పిటల్. కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన. రూ. 2 వేల కోట్లతో సూపర్ స్పెషాలిటీ సేవల విస్తరణ.
26. ఆరోగ్య శాఖలో 7 వేలకు పైగా పోస్టుల భర్తీ. మరో 6300 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. మరో 3 వేలకుపైగా కొత్త పోస్టులకు నోటిఫికేషన్లు.
27. ఉస్మానియా మెడికల్ కాలేజీలో రూ. 121 కోట్లతో విద్యార్థులకు కొత్త హాస్టల్ బిల్డింగ్లు. గాంధీ మెడికల్ కాలేజీలో రూ. 80 కోట్లతో హాస్టళ్ల నిర్మాణం.
28. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ ప్రతి నెలా మొదటి వారంలోనే చెల్లించేలా గ్రీన్ ఛానల్ చెల్లింపులు.
29. గాంధీ, నిమ్స్, ఉస్మానియా, వరంగల్ ఎంజీఎం, ఆదిలాబాద్ రిమ్స్, ఖమ్మం, మహబూబ్నగర్ టీచింగ్ హాస్పిటళ్లలోవాస్క్యులర్ సెంటర్లు. రూ. 33 కోట్లతో అత్యాధునిక వసతులు.

కొత్తగా 18 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు. ఇప్పుడున్నడయాలసిస్ సెంటర్లలో అదనంగా 79 మిషన్లు.

30. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంతాన సాఫల్య చికిత్సలు. గాంధీలో ఐవీఎఫ్ సేవల ప్రారంభం. త్వరలోపేట్ల బుర్జు, ఎంజీఎంలోనూఐవీఎఫ్ సేవలు.
31. నిరుద్యోగులకు వార్షిక జాబ్ క్యాలెండర్
32. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన.. సీనియర్ ఐఏఎస్ కు చైర్మన్ బాధ్యతలు.
33. ఉద్యోగ నియామక పోటీ పరీక్షలకు అభ్యర్థుల వయో పరిమితి పెంపు.
34. తొలి ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 55,143 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ. అభ్యర్థులకు నియామక పత్రాలు.
35. మెగా డీఎస్సీ. రికార్డు వేగంతో 52 రోజుల్లో టీచర్ పోస్టుల భర్తీ. బదిలీలు. పదోన్నతులు.
36. గతంలో పేపర్లు లీకై.. రెండుసార్లు రద్దయిన గ్రూప్ 1 పరీక్ష నిర్వహణ. 37. 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాల హామీ. 38. సింగరేణిలో కారుణ్య నియామకాలు.. ఉద్యోగ నోటిఫికేషన్లు.
39. రాజీవ్ అభయహస్తం. సివిల్స్ మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష ఆర్థిక సాయం 40. తెలంగాణ పునర్నిర్మాణం.. సబ్బండ వర్గాల తెలంగాణ తల్లి విగ్రహం. సచివాలయంలో 17 అడుగుల విగ్రహావిష్కరణ41. తెలంగాణ రాష్ట్ర గీతంగా అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'.
42. ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణి. 43. మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్ లోకి అందరికి ప్రవేశం.
44. ఇందిరా పార్క్ వద్ద ధర్నాచౌక్ పునరుద్ధరణ.
45. ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై అసెంబ్లీలో శ్వేతపత్రం.
46. వాహనాల రిజిస్ట్రేషన్ల నెంబర్లపై టీఎస్ ను టీజీగా మార్చడం.
47. కాల్యుష నివారణ కోసం కాలం చెల్లిన వాహనాలను తొలగించడానికి వెహికల్ స్క్రాపింగ్ పాలసీ ప్రకటన.
48. తెలంగాణ %జుఎ% పాలసీ 2024 ను ప్రకటించింది. రెండేళ్ల పాటు రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు 100 శాతం మినహాయింపు.
49. 44 మంది ట్రాన్స్ జెండర్లనుహైదరాబాద్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియామకం.
50. తెల్లాపూర్ లో గద్దర్ విగ్రహం ఏర్పాటు. కవులు కళాకారులు సినీ ప్రముఖులకు గద్దర్ అవార్డు.
51. కోఠి మహిళా కాలేజీకి తెలంగాణ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ పేరు
52. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు
53. రాష్ట్రంలో కొత్తగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ
54. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
55. తెలంగాణ మహిళా శక్తి.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పం.
56. మహిళలకు వడ్డీ లేని రుణాల పునరుద్ధరణ.
57. మహిళలకు రుణ బీమా పథకం.
58. మహిళా సంఘం సభ్యురాలికి రూ. 10 లక్షల ప్రమాద బీమా.
59. మహిళా సంఘాలకు 5 ఏండ్లలో రూ.లక్ష కోట్లు. ఏటా 5000 గ్రామ సంఘాలకు రూ. 5000 కోట్లు.
60. శిల్పారామంలో 106 స్టాళ్లతో ఇందిరా మహిళా శక్తి బజార్
61. మహిళా సంఘాలకు స్కూల్ విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని అప్పగింత.
62. డైరీ సహకార రంగంలో మహిళలను ప్రోత్సహించేందుకు మధిర నియోజకవర్గంలో ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ప్రారంభం.
63. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయింపు.
64. 65. గల్ఫ్ కార్మికులకు భరోసా..దేశంలోనే మొదటిసారిగా గల్ఫ్ కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు.
66. గల్ఫ్ దేశాల్లో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా.
67. గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో ప్రాధాన్యత క్రమంలో అడ్మిషన్లు.
68. మహాత్మా జ్యోతి బా ఫూలే ప్రజా భవన్లో ప్రవాసీ ప్రజావాణి. ప్రతి మంగళవారం, శుక్రవారం గల్ఫ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ఎన్నారైల ఫిర్యాదులకు అవకాశం.
69. రక్షణ శాఖ భూములకు క్లియరెన్స్
70. ఎనిమిదేండ్లుగా పెండింగ్లో ఉన్న రక్షణ శాఖ భూముల్లో నిర్మాణాలకు కేంద్రం అనుమతి.
71. మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణానికి లైన్ క్లియర్.

## ఛత్తీస్గఢ్-తెలంగాణ సరిహద్దుల్లో ఎదురుకాల్పులు

### మావోయిస్టుల కాల్పుల్లో ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయాలు



రాయ్పూర్ డిసెంబర్ 6 : ఛత్తీస్గఢ్-తెలంగాణ సరిహద్దుల్లో భద్రతాబలగాలు-మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జీడిపల్లి బేస్ క్యాంపుపై మావోయిస్టులు మెరుపు దాడి చేశారు. ఈ మెరుపు దాడిలో బీజాపూర్ పోలీసులు అప్రమత్తయ్యారు. మావోయిస్టుల కాల్పుల్లో ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన జవాన్లు ప్రథమ చికిత్స చేసి ఆస్పత్రికి తరలించారు. ఛత్తీస్గఢ్లోని కొంటాలో నవంబర్ 22న భద్రత దళాలతో జరిగిన ఎన్కౌంటర్లో పది మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ములుగు జిల్లా ఏటూరునాగారం చల్పాక అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ ఆరుగురు చనిపోయిన విషయం విధితమే. మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని అనుమానాలు వ్యక్తమైన విషయం తెలిసిందే.

## సంక్రాంతి తరువాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదు జమ

### సన్నాలకు బోనస్ కూడా ఇస్తాం :మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



హైదరాబాద్ డిసెంబర్ 6 : ఈ సంక్రాంతి తరువాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదు జమతో పాటు సన్నాలకు బోనస్ కూడా ఇస్తామని తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాలనలో వ్యవసాయ రంగం సాధించిన విజయాలు, పురోభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పందించారు. రాష్ట్ర బడ్జెట్ లో 35 శాతం కేవలం వ్యవసాయ రంగానికే కేటాయించామని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినప్పటికీ రుణమాఫీ చేయడం దేశ చరిత్రలో సువర్ణాధ్యాయమని పేర్కొన్నారు. నేటికి రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల కుటుంబాలకు రూ. 20 వేల కోట్ల మేరకు రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో సర్కారు జమా చేసిందని తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా గత ప్రభుత్వం రైతు బంధు పథకానికి సంబంధించి రూ. 7625 కోట్లు రైతులకు చెల్లించలేదన్నారు. తర్వాత రేవంత్ రెడ్డి రూ. 7625 కోట్లను రైతుల ఖాతాల్లో జమా చేశారని తెలిపారు.

నిజామాబాద్ లో పసుపు బోర్డు, ఖమ్మంలో కొబ్బరి బోర్టు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని కూడా తుమ్మల తెలిపారు. ఈ సంక్రాంతి తరువాత రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో నగదు జమతో పాటు సన్నాలకు బోనస్ కూడా ఇస్తామని తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు.

## " ప్రజావాణి " వల్ల టెంట్ హౌస్ దుకాణం సాకారం

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి, ప్రజావాణి ఇంచార్జీ చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్యలకు ధన్యవాదాలు తెలిపిన లబ్దిదారుడు బాణాల రమేష్ముఖ్యమంత్రి ప్రజావాణి వల్ల జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన బాణాల రమేష్ కు టెంట్ హౌస్ దుకాణం ఏర్పాటు చేసుకోవాలనుకున్న కల సాకారమైంది. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ కు వచ్చిన లబ్దిదారుడు బాణాల రమేష్ ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ లతో భేటీ అయ్యారు.

టెంట్ హౌస్ దుకాణం ఏర్పాటు చేసుకుంటున్నానని, సబ్సిడీ దక్కేలా బ్యాంక్ రుణం మంజూరు చేయించినందుకు బాణాల రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిన్నారెడ్డి, దివ్యలకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ మంజూరు అయినప్పటికి బ్యాంక్ అధికారులు సిబిల్ స్కోర్ లేదని రమేష్ కు రుణం ఇచ్చేందుకు ససేమిరా అన్నారు. అప్పటికే రమేష్ బ్యాంక్ కు కొంత అప్పు ఉండటం కూడా కారణమైంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా బ్యాంక్ రుణం మాత్రం రమేష్ కు దొరకలేదు. దీంతో బాణాల రమేష్ సీఎం ప్రజావాణిలో గత అక్టోబర్ నెలలో విషయాన్ని వివరిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి అధికారులు బ్యాంకర్స్ తో సంప్రదింపులు జరిపి రమేష్ కు ఋణం ఇప్పించారు.

టెంట్ హౌస్ దుకాణం ఏర్పాటు చేసుకోవడం ద్వారా స్వయం ఉపాధికి మార్గం దొరికిందని, ఈ ఆదాయంతో కుటుంబ పోషణ, సామాజిక కార్యక్రమాలకు బాటలు వేసిందని బాణాల రమేష్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్ లు లబ్దిదారుడు బాణాల రమేష్ కు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.



# సంపాదకీయం

## సైనిక వ్యయంతో తగ్గుతున్న ఆర్థిక వృద్ధి

సైనిక వ్యయం పెరగడం వల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుంది. సైనిక వ్యయం ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. 20 సంవత్సరాల కాలంలో సైనిక వ్యయంలో 1% పెరుగుదల దేశ ఆర్థిక వృద్ధిని 9% తగ్గిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థను సైనిక వ్యయం ఎలా ప్రభావితం చేస్తుందనే దానిపై చర్చ జరుగుతోంది. భారత దేశం సైనిక వ్యయం 2023లో 83.6 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. ఇది నాల్గవ అతిపెద్ద గ్లోబల్ ఖర్చుదారుగా నిలిచింది. పెరుగుతున్న అస్థిర ప్రపంచంలో, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ వేదికపై ప్రభావం చూపేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు తమ సైనిక సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. ఉక్రెయిన్ సుదీర్ఘ యుద్ధం, అలాగే మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ సైనిక వ్యయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దేశాలు తమ బడ్జెట్‌లను రక్షణ, భద్రతకు ఎక్కువగా కేటాయిస్తున్నాయి. సిప్రి లెక్కల ప్రకారం ప్రపంచ సైనిక వ్యయం వాస్తవపరంగా 6.8 శాతం పెరిగింది. గత సంవత్సరంతో పోలిస్తే 2,443 బిలియన్లకు చేరుకుంది. సైనిక వ్యయం దేశం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మార్పులను కలిగిస్తుంది. ఆర్థిక దృక్కోణం నుండి, మిలిటరీపై ఖర్చు చేసే ప్రతి డాలర్ ఇతర ప్రజావనరులపై ఖర్చు చేయని డాలర్. కానీ సైనిక వ్యయం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఎందుకంటే ఇది వస్తువులు, సేవల కోసం ప్రైవేట్ రంగంలోని వనరులను నిర్దేశిస్తుంది. సైనిక వ్యయం పౌర సాంకేతికత అభివృద్ధిని కూడా ప్రోత్సహిస్తుంది. మూలధనం అంతంత మాత్రంగా ఉన్నందున, సైనిక వ్యయం తప్పనిసరిగా ఇతర రంగాల్లో తక్కువ వ్యయం అవుతుంది. రాబడిని మించిన ఏదైనా ప్రభుత్వ వ్యయం జాతీయ రుణాన్ని పెంచుతూ లోటుకు దారితీస్తుందని పరిగణించినప్పుడు ఈ వాస్తవం అత్యవసరం కావచ్చు. సైనిక వ్యయం దేశం ఆర్థిక వ్యవస్థను అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడం, ఇతర ప్రభుత్వ వ్యయం నుండి డ్రా చేయడం, జాతీయ రుణానికి దోహదం చేయడం వంటివి. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం 2023లో అత్యధికంగా ఖర్చు చేసిన ఐదు దేశాలు యునైటెడ్ స్టేట్స్, చైనా, రష్యా, ఇండియా, సౌదీ అరేబియా. మొత్తంగా ఈ దేశాలు ప్రపంచ సైనిక వ్యయంలో 60 శాతంగా ఉన్నాయి. 2023లో అమెరికా సైనిక వ్యయం 2.3 శాతం పెరిగి 916 బిలియన్లకు చేరుకుంది. చైనా తన సైనిక వ్యయాన్ని 6 శాతం పెంచగా, రష్యా తన సైనిక వ్యయాన్ని 24 శాతం, భారత్ 4.2 శాతం , సౌదీ అరేబియా తన 4.3 శాతం పెంచాయి. స్వేచ్ఛా- మార్కెట్ ఆర్థిక శాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ సమాజాన్ని రక్షించడం ప్రభుత్వ ప్రాథమిక విధుల్లో ఒకటిగా, సహేతుకమైన పన్నుల కోసం సమర్థనగా గుర్తించాడు. అన్నింటికంటే సైన్యం దేశాన్ని రక్షించగల సామర్థ్యాన్ని కలిగి ఉండేలా ప్రభుత్వం ప్రజల తరపున వ్యవహరిస్తోంది. సైనిక వ్యయం ప్రత్యేకమైనది. ఇది పబ్లిక్ ఫండింగ్‌కు ప్రైవేట్ ప్రత్యామ్నాయాన్ని కనుగొనడం సవాలుగా ఉన్న ప్రాంతం. దేశం మిలిటరీని నిర్వహించడానికి ఆర్థిక బాధ్యత వహించేంత విశ్వసనీయమైనది. మూలధనం అంతంత మాత్రంగా ఉన్నందున, సైనిక వ్యయం తప్పనిసరిగా ఇతర రంగాల్లో తక్కువ వ్యయం అవుతుంది. రాబడిని మించిన ఏదైనా ప్రభుత్వ వ్యయం జాతీయ రుణాన్ని పెంచుతూ లోటుకు దారితీస్తుందని పరిగణించినప్పుడు ఈ వాస్తవం అత్యవసరం కావచ్చు. ఒక దేశం మిలిటరీపై అధికంగా ఖర్చు చేసినప్పుడు, అది దాని బ్యాలెన్స్ షీట్‌పై గణనీయమైన ప్రభావాలను చూపుతుంది. అప్పులు పెరిగే కొద్దీ, వడ్డీ, అప్పుల ఖర్చు తరచుగా పెరుగుతాయి. పెరిగిన రుణం చివరికి ఆర్థిక వృద్ధిని తగ్గిస్తుంది. పన్నులను పెంచవచ్చు. అమెరికా చరిత్రాత్మకంగా దేశీయ, అంతర్జాతీయ రుణదాతల నుండి ఉదారంగా రుణ నిబంధనలను పొందింది. ఇది లోటును తగ్గించడానికి, సైనిక వ్యయాన్ని తగ్గించడానికి రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తుంది. తగ్గిన సైనిక వ్యయం, తగ్గిన జాతీయ రుణం కోసం కొంత మంది న్యాయవాదులు తరచుగా అధిక జాతీయ రుణం వల్ల కలిగే ఆర్థిక పరిణామాలతో వాదనను ముడిపెడతారు. ఈ పరిణామాలలో ద్రవ్యోల్బణం, వృద్ధి మందగించడం, మౌలిక సదుపాయాల వంటి ముఖ్యమైన ఖర్చుల కోసం భవిష్యత్తులో నిధుల కొరత ఉన్నాయి. సైనిక వ్యయం విచక్షణతో కూడిన వ్యయంలో ఎక్కువ శాతం ఉంటుంది. మిలిటరీ వ్యయం కేవలం ఖర్చుతో మాత్రమే నిర్వచించబడదు. వాస్తవానికి, రక్షణ వ్యయం ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. ఉద్యోగాలను సృష్టించగలదు. పౌర వ్యాపార రంగాల అభివృద్ధికి దారి తీస్తుంది. దళాలకు మద్దతు ఇవ్వడంతో పాటు, సైనిక వ్యయం చురుకైన విధి సిబ్బందికి మద్దతుగా గణనీయమైన మొత్తంలో ఆర్థిక మౌలిక సదుపాయాలను సృష్టిస్తుంది. సైనిక వ్యయం ఫలితంగా ప్రైవేట్ వ్యాపారాలు కూడా పుట్టుకొచ్చాయి. సైనిక వ్యయాన్ని విమర్శించే వారు ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాలను పౌర రంగాల నుండి సైనిక పరిశోధన అయినప్పటికీ, సైనిక, పౌరరంగాల మధ్య పరస్పర చర్య తక్కువ కట్ అండ్ డ్రైగా ఉంటుంది. వాస్తవానికి సాంకేతికత, ప్రతిభ తరచుగా సైనిక, పౌర పాత్రల మధ్య ముందుకు వెనుకకు ప్రవహిస్తుంది. ఇతర అనువర్తనాలతో పాటు మైక్రోవేవ్, ఇంటర్నెట్, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్స్ సృష్టికి సైనిక పరిశోధన చాలా ముఖ్యమైనది.

ఆర్థిక వ్యవస్థలో పరిమిత వనరులు ఎలా కేటాయించబడతాయో మరొక వస్తువుకు బదులుగా ఒక వస్తువు లాభం లేదా నష్టాన్ని వివరించడానికి మోడల్ తరచుగా ఉపయోగించబడుతుంది. ఇది చాలా సరళంగా ఉన్నప్పటికీ మోడల్ నిజమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. సైనిక వ్యయం తగినంత మొత్తం ఏమిటి, అవసరమైన స్థాయి కంటే ఎక్కువ ఖర్చు చేసిన ప్రతి అదనపు డాలర్ ఏదైనా ఇతర ప్రయోజనం కోసం ప్రజా వ్యయానికి నష్టం. ప్రజాస్వామ్యంలో ఆ సమస్య బహిరంగంగా ఎన్నుకోబడిన అధికారులచే చర్చించబడుతుంది. సంవత్సరానికి మారుతూ ఉంటుంది. సైన్యంపై ఎక్కువ ఖర్చు చేయడం అంటే మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ లేదా సామాజిక సేవలు వంటి రంగాలపై తక్కువ ఖర్చు చేయడం. ఇటీవలి సంవత్సరాల్లో విదేశాల్లో సైనిక ఒప్పందాలు నిలిపివేయడంతో మొత్తం బడ్జెట్‌లో అమెరికాలో సైనిక వ్యయం తగ్గుతోంది.

# విధి నిర్వహణ సరేసరి... హక్కుల మాటేమిటి మరి"



1792లో డిసెంబర్ 7వ తేదీన భారత దేశంలో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశ పెట్టింది. 1857 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం,17 ఆగష్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారతదేశం లోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటము ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టము 1861 ఏర్పడింది. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్న సత్యం..అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ళు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది ఏడు వసంతాలు దాటినా , వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, అధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోక పోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించు కోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అనుక్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పని దినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్ళి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్ళే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో , కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల అగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో "ధర్మవీర కమిషన్" సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా", ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణంప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు. "పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కృషి"...... గత తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కొంత కృషి చేసింది. తాజా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించగా, పోలీసు స్టేషన్లకు పెద్దమొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్ కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటా సుమోలు, 1600 ఇన్నోవాకార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలు తో పాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషను 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల 'హోంగార్డు'లకు జీతభత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతరపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపై దృష్టి సారించ లేక పోయింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే పోలీస్ రిక్రూట్మెంట్ చేపట్టింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

ప్రధానంగా "మీ వెంటే మేమున్నాం" అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం"అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా నూతన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# త్యాగమూర్తుల సేవలను గుర్తెరగాలి

దేశ మాతృ గౌరవాన్ని కాపాడటానికి, దేశ రక్షణక కోసం, ప్రాణాలను ఫణంగా పెడుతూ, ధైర్యంగా పోరాట బాటలో పయనిస్తున్న సాయుధ యువత, అలాగే అమరవీరుల త్యాగాలను ఎలా విస్మరించగలం. విధి నిర్వహణలో అసువులు బాసిన వారి కుటుంబాలకు, యుద్ధ భూమిలో క్షతగాత్రులకు ఏ మిచ్చి రుణం తీర్చుకోగలం. భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన వెంటనే, ప్రభుత్వం తన రక్షణ సిబ్బంది సంక్షేమాన్ని నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించింది. ఆగష్టు 28, 1949 న, రక్షణ మంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కమిటీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 7 న ఒక జెండా దినోత్సవాన్ని జరుపు కోవాలని నిర్ణయించింది. 1993 లో, భారత రక్షణ మంత్రిత్వ శాఖ సంబంధిత సంక్షేమ నిధులను ఒకే సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి (ఫ్లాగ్ డే ఫండ్)గా ఏకీకృతం చేసింది. జెండా దినోత్సవాన్ని పాటించడం ద్వారా పౌరులకు చిన్న జెండాలను పంపిణీ చేయడం, విరాళాలు సేకరించడం. దేశం కోసం పోరాడే సాయుధ దళాల సిబ్బంది సంబంధిత కుటుంబాలను, ఆధార పడిన వారిని జాగ్రత్తగా చూసుకోవడం భారత దేశ పౌర బాధ్యత అని భావించి నందున పతాక దినోత్సవం మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంది. వివిధ యుద్ధాలలో, సరిహద్దు రక్షణ, ఉగ్రవాదం, తిరుగు బాటును ఎదుర్కోవడంలో, మన సాయుధ దళాలు వివిధ సందర్భాలలో విలువైన ప్రాణాలను కోల్పోతూనే ఉన్నాయి. ఆ సందర్భాలలో కొద్దిమంది వికలాంగులు కావడం కూడా జరుగుతున్నది. అలాంటి కుటుంబం అనుభవించే బాధలు వర్ణనాతీతం. గాయపడినవారికి పునరావాసము, కల్పించడం, మాజీ సైనికోద్యోగులు, వారి కుటుంబీకుల సంక్షేమము, పునర్నివాసము, కల్పించడం, సర్వీసులో గల సిబ్బంది, వారి కుటుంబీకుల సంక్షేమము ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. వారి సంరక్షణ, సంక్షేమం, పునరా వాసం జాతి బాధ్యత. అలాగే తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న మాజీ సైనికులు చికిత్స కోసం అధిక వ్యయాన్ని భరించలేని వారు ఉన్నారు. అందువల్ల, వారి సంక్షేమం గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం అనివార్యం. వారిపై ఆధారపడే వారిని చూసుకోవాల్సిన బాధ్యతను ఫ్లాగ్ డే తెరపైకి తెస్తుంది. అట్టి అవసరమైన వారికి సహాయాన్ని అందించడానికి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ చర్యలు సరిపోవు.

అందువల్ల, ప్రతి పౌరుడు వారి సంరక్షణ, మద్దతు, పునరావాసం కోసం ఆర్థిక సహాయాన్ని అందించడంలో స్వచ్ఛంద సహకారాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. అందుకే ఈరోజు సాయుధ దళాల జెండా దినోత్సవాన్ని పాటించడం ద్వారా ఆర్మీ, నేవీ, వైమానిక దళం చేసిన సేవలు గుర్తుకు తెచ్చుకుని, అమరవీరుల, వికలాంగ సిబ్బందిపై ఆధారపడిన వారి పునరావాసం, సంక్షేమాన్ని పట్టించు కోవడం ప్రతి పౌరుడి విధి.రక్షణ మంత్రిత్వ శాఖలో భాగమైన కేంద్రీయ సైనిక్ బోర్డు స్థానిక అధికారుల ద్వారా ఈ నిధుల సేకరణను దేశ.వ్యాప్తంగా నిర్వహిస్తారు. సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ పరిపాలనకు కేంద్రియ సైనిక్ బోర్డు బాధ్యత వహిస్తుంది. దీనిని మేనేజింగ్ కమిటీ నిర్వహిస్తుంది. కేంద్రంలో రక్షణ మంత్రి నేతృత్వంలో, రాష్ట్ర / కేంద్రం పాలితాలలో గవర్నర్ / లెఫ్టినెంట్ గవర్నర్ ఆధ్వర్యం వహిస్తారు. భారత ప్రభుత్వ అత్యున్నత సంస్థ అయిన కేంద్రీయ సైనిక్ బోర్డ్ 32 మంది సైనిక్ బోర్డులు, 392 జిల్లా సైనిక్ బోర్డుల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంక్షేమ పథకాలకు సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్ నుండి నిధులు సమకూరుతాయి. కేంద్రంలోని కేంద్రీయ సైనిక్ బోర్డు మాదిరిగానే రాష్ట్ర, జిల్లా సైనిక బోర్డుకు... మాజీ సైనికులు, వితంతువులు మరియు ఆయా రాష్ట్రాలు,

కేంద్ర పాలిత ప్రాంతాలు, జిల్లాల్లో నివసిస్తున్న వారిపై పునరావాసం, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఆయా సైనిక్ బోర్డులు బాధ్యత వహిస్తాయి. భారత సాయుధ త్రివిధ దళాల...భారత సైన్యం , భారత వైమానిక దళం, భారత నావికాదళం మూడు సేవలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎరుపు, లోతైన నీలం, లేత నీలం రంగులలో చిన్న జెండాలు విరాళాలకు బదులుగా పంపిణీ చేయ బడతాయి. సేకరణ స్వచ్ఛంద సంస్థల ద్వారా అధికారిక, అనధికారిక మార్గాల ద్వారా నిర్వహించ బడుతుంది. దేశ ప్రజల ధన, ప్రాణ, మాన రక్షణకై అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తి స్తూ, విధి వంచితులుగా మారిన త్యాగ మూర్తులకు, వారిపై ఆధార పడిన కుటుంబీకులకు చేయూత అందించాల్సిన అవసరాన్ని, బాధ్యతను దేశ వాసులుగా అందరూ గుర్తించాలి.

# ప్రధాన సంఖ్యల పరమార్థము

గణిత శాస్త్రంలో 'క' అనే సంఖ్య 'ఖ' అనే సంఖ్యను నిశ్శేషంగా భాగించిన యెడల 'క' ను 'ఖ' యొక్క కారణాంకము లేదా భాజకము (ఆంగ్లం:ఫాక్టర్) అంటారు. ఉదాహరణకు, 18 అనే సంఖ్యను 3 అనే సంఖ్య నిశ్శేషంగా భాగిస్తుంది. కాబట్టి 18 కి 3 కారణాంకము. 18 అనే సంఖ్య నిజానికి 1,2,3,6,9,18 లచే నిశ్శేషంగా భాగించబడుతుంది. కావున 1,2,3,6,9,18 లు 18 కి కారణాంకాలవుతాయి. 18 కి మొత్తము 6 కారణాంకాలు ఉన్నాయన్న మాట. ప్రధాన సంఖ్య (ఆంగ్లం:ప్రైమ్ నెంబర్ ) అనగా ఒకటి మరియు అదే సంఖ్య మాత్రమే కారణాంకాలుగా గల సంఖ్య. ఉదాహరణకి 5 కి కారణాంకాలు 1 మరియు 5 మాత్రమే. అందువలన 5 ప్రధాన సంఖ్య. అనగా ప్రధాన సంఖ్యకు రెండు కారణాంకాలు మాత్రమే ఉంటాయి. ప్రధాన సంఖ్యలను అవిభాజ్య సంఖ్యలు అని కూడా అంటారు. . ప్రధాన సంఖ్య కాని సంఖ్యను సంయుక్త సంఖ్య అంటారు. ఒకటి ప్రధాన సంఖ్య కాదు, సంయుక్త సంఖ్య కాదు. ఎందువలనంటే దానికి ఒకే కారణాంకము (1) కలదు, మొదటి 25 ప్రధాన సంఖ్యలు: 2, 3, 5, 7, 11, 13, 17, 19, 23, 29, 31, 37, 41, 43, 47, 53, 59, 61, 67, 71, 73, 79, 83, 89, 97ఒక సంఖ్య ప్రధాన సంఖ్య అవునా, కాదా అని కనుక్కోవడానికి ఇప్పటి వరకు సులువయిన పద్ధతిని ఎవరూ కనుక్కొనలేదు. సూటిగా నిర్వచనం ప్రకారం చూస్తే ఒక సంఖ్య, ఉదాహరణకు 10001 తీసుకోండి, ప్రధాన సంఖ్య అవునో కాదో చూడాలంటె అది దాని కింది సంఖ్యలన్నిటి చేత నిశ్శేషంగా భాగించబడుతుందో (2 నుంచి 10000 వరకు) లేదో చూడాలి. ఎందుకంటే అది ఏ ఒక్క సంఖ్య (1 మరియు 10001 మినహాయించి) చేత నిశ్శేషంగా భాగించబడినా సరే, ప్రధాన సంఖ్య కాదు. సంయుక్త సంఖ్య అయిపోతుంది. 10001 కంటె పెద్ద సంఖ్యలు 10001 ను నిశ్శేషంగా భాగించలేవు కాబట్టి 10000 వరకు పరీక్షిస్తే సరిపోతుంది. ప్రధాన సంఖ్యలు రహస్య సమాచారం చేరవేయడంలో అత్యంత ముఖ్య పాత్ర వహిస్తాయి. ఇంకా మనం అలవోకగా వాడుతున్న అనేక ఆధునిక సాధనాల్లో ముఖ్య భూమిక నిర్వర్తిస్తాయి. అందుకే ప్రధాన సంఖ్యలపై చాలా పెద్ద పరిశోధనా ప్రయత్నాలే జరుగుతున్నాయి. మనకు తెలిసిన అతి పెద్ద ప్రధాన సంఖ్యలో 41,024,320 అంకెలు ఉన్నాయి. ఇది చాలా పెద్ద సంఖ్య.

పెద్ద సంఖ్యల గురించి మనకు తెలిసిన ఒక కథ ఉంది. , అది చదరంగానికి సంబంధించినది. ఒకప్పుడు, చాలా శతాబ్దాల క్రితం భారతదేశంలో, ఒక ఋషి తాను కనిపెట్టిన ఆటను రాజుకు బహుమతిగా ఇచ్చాడు. ఆట చతురంగ ( చతురంగ బీ చదరంగం కోసం సంస్కృతం ). చతురంగి సేన ( చతురంగి సేన ) అంటే నాలుగు విభాగాలతో కూడిన సైన్యం: పదాతిదళం,

అశ్వికదళం, రథాలు మరియు ఏనుగులు.

కథ ప్రకారం, రాజు ఈ ఆటను స్వీకరించడానికి చాలా సంతోషించాడు. ఏదైనా బహుమానం అడగమని మహర్షికి చెప్పాడు. మొదటి గడిలో ఒక గింజ, రెండవ గడిలో రెండు గింజలు, మూడవ గడిలో నాలుగు గింజలు, నాల్గవ గడిలో ఎనిమిది గింజలు మొదలైన విధంగా చదరంగం పలకను నింపే గోధుమ గింజలను తనకు ఇవ్వాలని ఋషి రాజును కోరాడు. అతను చివరి గడికి అంటే అరవై నాల్గవది చేరుకునే వరకు ప్రతి గడిలోని గింజల సంఖ్యను రెట్టింపు చేస్తున్నాడు. రాజు చిరునవ్వు నవ్వాడు, ఋషి అభ్యర్థన చాలా సులభం అని అతను అనుకున్నాడు. ఋషి ఖరీదైన లేదా విలువైన వస్తువు ఏదైనా అడగవచ్చు, కానీ అతను అవకాశాన్ని సద్వినియోగ పరచుకోలేక పోయాడు. చాలా చౌక అయినది తేలికయినది అడిగాడు. అతను ఆశ్చర్యపోయాడు. కానీ గింజలు గడుల్లో పెడుతుండగా రాజుకి అర్థమయ్యింది. గడి నుంచి గడికి గింజల సంఖ్య విపరీతంగా పెరిగి పోతున్నది. చివరి గడికి వెళ్లేసరికి ఆ గడిలో పెట్ట వలసిన గింజల సంఖ్య చాలా ఎక్కువ అంటే ఋషికి ఇవ్వవలసిన గింజల సంఖ్య 18,446,744,073,709,551,615 అన్ని గింజలు తన దేశంలోనే కాదు, మొత్తం ప్రపంచంలోనే ఉండవు అని రాజు గ్రహించాడు. తన మాటను నిలబెట్టుకోలేక పోతున్నాడని రాజు కంగారుపడ్డాడు, సిగ్గు పడ్డాడు. కానీ దయగల ఋషి అతనిని క్షమించాడు. రాజు తనకు ఋషి మొదట బహుమతిగా ఇచ్చిన ఆట కంటే ఋషి యొక్క గణిత మాయలతో ఎక్కువ ఆనందించాడు. అది రెట్టింపు గణితం మాయ. ఇంతకీ రాజుని కలవర పెట్టిన ఆ పెద్ద సంఖ్యలో చూస్తే 20 అంకెలు మాత్రమే ఉన్నాయి. సుమారు 50 రోజుల క్రితం కనుక్కున్న అతి పెద్ద ప్రధాన సంఖ్యలో ఉన్న అంకెల సంఖ్య 41,024,320. అంటే ఆ సంఖ్య ఎంత పెద్దదో ఊహించగలరా? ఇది ఔత్సాహిక పరిశోధకుడు మరియు మాజీ ఎన్విడియా ఉద్యోగి అయిన ల్యూక్ డ్యురాంట్ ద్వారా అక్టోబర్ 12, 2024న కనుగొనబడింది.



సీతా రామ రాజు సనపల

# మరో ప్రపంచ యుద్ధాన్ని ఐ.రా.స నివారించ గలదా!?

ఐక్యరాజ్య సమితి ప్రపంచ శాంతి, భద్రత, అభివృద్ధి, మానవ హక్కుల పరిరక్షణ వంటి ప్రధాన లక్ష్యాలను చేరుకోవడానికి ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ. 1945లో స్థాపించ బడిన ఈ సంస్థకు ప్రస్తుతం 193 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. ఈ సంస్థ చిహ్నం ఆమోదం పొందిన డిసెంబర్ 7, 1946, ముఖ్యమైన తేదీగా నిలిచింది. చిహ్నం రూపకల్పన1945లో సాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన సమావేశంలో ఐక్యరాజ్య సమితి చిహ్నం రూపకల్పనపై చర్చించ బడింది. ప్రపంచానికి శాంతి సందేశం పంపేలా ఒక చిహ్నం రూపకల్పన అవసరం ఉందని భావించారు. నిపుణుల బృందం ఈ చిహ్నాన్ని రూపొందించింది. చిహ్నం ముఖ్య లక్షణాలు:ప్రపంచ పటం: మిడిల్ మెర్కేటర్ ప్రొజెక్షన్(అక్షాంశం యొక్క అన్ని సమాంతరాలు భూమధ్యరేఖకు సమానమైన పొడవును కలిగి ఉండే విధంగా సిలిండర్‌పై ప్రపంచ మ్యాప్ ప్రొజెక్షన్) విధానంలో రూపొందించిన ప్రపంచ పటం, ఐక్యరాజ్య సమితి గ్లోబల్ ఐక్యతను సూచిస్తుంది. ఒలివ్ కొమ్మలు: చిహ్నంలో ఉన్న రెండు ఒలివ్ కొమ్మలు శాంతికి చిహ్నం. రంగులు: నీలం మరియు తెలుపు రంగులు శాంతి, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి. చిహ్నం ఆమోదం డిసెంబర్ 7, 1946న ఐక్యరాజ్య సమితి అసెంబ్లీ చిహ్నాన్ని అధికారికంగా ఆమోదించింది. ఆ రోజునుంచి ఈ చిహ్నం ఐక్యరాజ్య సమితి లక్ష్యాలను ప్రతిబింబించే శాశ్వత గుర్తుగా మారింది. చిహ్నం ప్రాముఖ్యతశాంతి, భద్రత: చిహ్నం ప్రపంచంలో శాంతి పరిరక్షణకు ఐక్యరాజ్యసమితి చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తుంది. ఐక్యత: అన్ని దేశాలు ఐక్యంగా ఉండే భావనకు చిహ్నం ప్రాతినిధ్యం వహిస్తుంది. అంతర్జాతీయ చట్టం: ఐక్యరాజ్యసమితి ఒప్పందాలు, సమావేశాలు, పత్రికల్లో ఈ చిహ్నం ఉపయోగించ బడుతుంది. ఐక్యరాజ్యసమితి స్థాపన %-% ఒక చారిత్రక పరిణామంరెండవ ప్రపంచ యుద్ధం అనంతరం, 1945లో శాన్ ఫ్రాన్సిస్కో సమావేశంలో 51 దేశాల ప్రతినిధులు పాల్గొని ఐక్యరాజ్య సమితి ఛార్టర్ పై సంతకాలు చేశారు. అక్టోబర్ 24, 1945న ఐక్యరాజ్య సమితి అధికారికంగా ఆవిర్భవించింది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24ను ఐక్యరాజ్యసమితి దినోత్సవంగా జరుపుకుంటారు. ప్రధాన లక్ష్యాలు:యుద్ధ నివారణ: ప్రపంచ యుద్ధాలు జరగకుండా చూడటం. శాంతి స్థాపన: అంతర్జాతీయ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించడం. సాంఘిక, ఆర్థిక అభివృద్ధి: ప్రపంచ దేశాల అభివృద్ధి కోసం సహకారం. మానవ హక్కుల పరిరక్షణ: ప్రజల హక్కులను గౌరవించేందుకు చర్యలు. ఐక్యరాజ్య సమితి అంగాలు:సర్వప్రతినిధి సభ: అన్ని సభ్య దేశాలు ప్రాతినిధ్యం పొందే ప్రధాన సభ. భద్రతా మండలి: 15 దేశాలతో కూడిన ఈ మండలి ప్రపంచ భద్రత, శాంతి కోసం కృషి చేస్తుంది. శాశ్వత సభ్య దేశాలు: అమెరికా, రష్యా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్. సచివాలయం: ఐక్యరాజ్యసమితి కార్యనిర్వాహక విభాగం. ఆర్థిక, సాంఘిక మండలి: ప్రపంచ ఆర్థిక, సామాజిక అవృద్ధి కోసం కృషి. అంతర్జాతీయ న్యాయస్థానం: న్యాయపరమైన వివాదాలను పరిష్కరించేందుకు హేగ్‌లో ఉన్న న్యాయస్థానం. ధర్మకర్తృత్వ మండలి: పూర్వపు వలస ప్రాంతాలకు స్వాతంత్ర్యం అందించడంలో సహకారం. ప్రస్తుత ప్రాధాన్యత:ఐక్యరాజ్య సమితి ప్రపంచ శాంతి, భద్రత కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, తీవ్రవాదం, శరణార్థుల సమస్య, యుద్ధాలు వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది.

# మండల యూత్ ప్రెసిడెంట్ గా మాద వంశీ



నకిరేకల్ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి ):నకిరేకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా అవకాశం కల్పించి, 624 ఓట్ల ఆధిక్యం తో గెల్పించిన ఓటర్ మహాశేయులకు,టైగర్ వేముల వీరేశం కి , మరియు వేముల పుష్ప,వేముల సన్నీ కి ప్రత్యేక ధన్యవాదములు, మాజీ ఎంపీపీ గంగాధర్-శ్రీదేవి,నకిరేకంటి నరేందర్ ,మాద ఎల్లేష్ ,వెంకటేశ్వర్లు నాగులవంచ, మున్సిపల్ చైర్మన్ చెవుగోని శ్రీనివాస్, కృష్ణ మూర్తి ,గాదాగోని కొండయ్య మాజీ ఎంపీటీసీ , వీర అర్జున్ రెడ్డి, రాచకొండ సునీల్, యాసారపు వెంకన్న, ఉగ్గిడి శ్రీనివాస్,పన్నాల శ్రీనివాస్,అల్లి అంజన్ కుమార్ యాదవ్ , నోముల సతీష్ యాదవ్ అడ్వకేట్ మరియు మిత్రులకు ధన్యవాదములు తెలిపాడు.



వుదయం(ప్రతినిది)కామారెడ్డి జుక్కల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ మద్నూర్ శాఖ అదత్వర్యములో నిన్నటి నేష్నల్ హైవే 161 బి బి రోడ్ విషయంలో కాంగ్రెస్ పార్టీ జుక్కల్ మ్మెల్యే లక్ష్మి కాంతారావ్ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేసినాందుకు భారతీయ జనతా పార్టీ త్రివంగా కండిస్తుంది ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు తెప్పవర్ తుకారాం డిస్టిక్ జనరల్ షేక్రెట్రి కృష్ణ పటేల్ ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ తులావర్ సంతోష్ కిసాన్ మోర్చా మండల్ అధ్యక్షులు కంచిన్వార్ యాదవ్ రావ్ %జుఖుఎౖ% డైరెక్టర్ సక్కర్లావర్ బాలకిషన్ సుంకూరు అంజన్న ఆకుల్వార్ అనిల్ మరియు బీజేపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పాడి రైతులు పాల బిల్లులు రావడంలేదని నిరసన



యాదాద్రి భువనగిరి/డిసెంబర్ 06 వుదయం పతినిధి :మోత్కూర్ మండలంలోని పనకబండ గ్రామంలోలి పాల కేంద్రం దగ్గర గత ప్రభుత్వం ఉన్నప్పుడు పాల బిల్లులు ఇచ్చేది ఇప్పుడున్న ప్రభుత్వం పాడి రైతులకు పాల.బిల్లులు రావడం లేదు పాడి రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే బిల్లులు ఇవ్వాలని కోరారుఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ లోతకుంట మచ్చగిరి, లోతకుంట అనిల్,బత్తిని మహేష్ ,పొన్నెబోయిన మచ్చగిరి, పొన్నెబోయిన అంజయ్య, బత్తిని సుదర్శన్, పొన్నెబోయిన నరసయ్య, బత్తిని మల్లేష్,బోటిక నర్సింహా, బత్తిని జయరాములు, రాంపాక నర్సింహా, పొల్లపెల్లి అంజయ్య, ఓర్సు శ్రీను, లోతుకంట నరసయ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.



భూపాలపల్లి డిసెంబర్06(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల /కళాశాలలో పాఠశాల ప్రిన్సిపాల్, మేకల రమేష్ సమక్షంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన అంబేద్కర్ భరతమాత కన్న బిడ్డలలో సుప్రసిద్ధుడు నిరుపేద కుటుంబంలో పుట్టి తన ప్రజ్ఞా వైభవాలతో స్వయంకృషితో అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మహా మనిషి గొప్ప మానవతావాది మహోన్నత విద్యావేత్త మేధావి. తాత్వికుడు గొప్ప దేశభక్తుడు ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నీ అవలోకించి భారతదేశమునకు అత్యుత్తమంగా, రాజ్యాంగాన్ని రచించినటువంటి మహానీయుడు అంబేద్కర్ అవమానలన్నీ అధిరోహించి నా దేశ ప్రజల సేవకి నా జీవితం అంకితం అని బడుగు బలహీన వర్గాల జీవితాల్లో, వెలిగిన అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలం రవీందర్, వాసాల వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, వాణి, సమీరా, ఆయేషా, జ్యోష్ణ, శ్రీలత, ప్రసన్న, రాజు, శివ, ఎండి కలీం పాషా, శ్రీకాంత్ రామస్వామి వేల్పుల భాస్కర్, పుట్ట రాజు, సాగర్ ఎండి షబీరుద్దీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా కామ్రేడ్ మోరంపూడి బాబురావు 24వ వర్ధంతి

దమ్మపేట డిసెంబర్06(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం శుక్రవారం రోజు మొద్దుల గూడెం గ్రామంలో

సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ మోరంపూడి బాబు రావు 24వ వర్ధంతి సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది ముందుగా బాబురావు స్మారక స్తూపం వద్ద పార్టీ జెండాను సీనియర్ నాయకులు ఎంద్రాతి అప్పారావు ఎగురవేశారు తదనంతరం బాబు రావు చిత్రపటానికి భద్రాద్రి కొత్తగూడెం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు తరువాత జరిగిన వర్ధంతి సభలో వక్తలు సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ దమ్మపేట మండల పార్టీ కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక విషయాలలో ఆదాని అంబానీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ వస్తుందని దేశ ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు, నరేంద్ర మోడీ ప్రభుత్వం మతతత్వ విధానాలను నిరంకుశ విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు ,బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తుందని ప్రమాదకరమైన విధానాల అవలంబిస్తున్న బిజెపి విధానాన్ని విమర్శించారు నూటికి 80 శాతం గా ఉన్న కష్టజీవులు పేదలు రైతులను అనేక కష్టాలకు బాధలకు గురిచేస్తుందని వీరి సంపద సృష్టికర్తలని వీరందరినీ దోపిడీ చేసి కార్పొరేట్లకు లాభాలు పెడుతుందని అన్నారు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయింది విజయోత్సవాలు జరుపుకుంటుంది మేము వాటిని తప్పు పట్టలేదు ఇచ్చిన హామీలు ఏవైనా ప్రజల సమస్యల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలన్నీ ఏవి సరిగా అమలు చేయడం లేదు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ సగం మంది కూడా కాలేదు



మహిళలకు నెలకు 2500 పథకం అమలు చేయలేదు ఆసరా పింఛన్ 4000 ప్రకటించారు ఇది అమలు చేయడం లేదు గృహజ్యోతి ఉచిత గ్యాస్ పథకం 50 శాతం మందికి మాత్రమే అమలు అవుతుంది వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 పథకం అమలు చేయలేదు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని ఎడల ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బాబురావు మిత్రులు పర్వతనేని ప్రభాకర్ రావు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు దొడ్డ చిన్న సత్యనారాయణ, దొడ్డ భాస్కరరావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, మోరంపూడి నిర్మల్ కుమార్, బాబురావు సోదరుడు మొరంపొడి గోపాలరావు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొలికి పోగు శ్రీనివాసరావు పార్టీ శాఖ కార్యదర్శి చెన్నుబోయిన బ్రహ్మయ్య ,సభ్యులు గుండు రామమూర్తి ,ఎస్కే నభీ. ఈలప్రోలు బిక్షం. కోసం పూడి రవికుమార్ ,గ్రామ పెద్దలు బాబురావు, బంధువులు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీల ఆత్మబంధువు బీడీ చర్మ ఐఏఎస్ మహనీయుని వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఆదివాసి నాయకులు



కాసిపేట డిసెంబర్ 6 (వుదయం విలేకరి)కాసిపేట మండలంలోని దేవాపూర్ ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీ పరిధి లోగల కమ్యూనిటీ హాల్ లో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో అమరుడు బీడీ చర్మ ఐఏఎస్ అధికారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూబస్తర్ ప్రాంతంలో కలెక్టర్ గా ఉండి ఆదివాసీలతో సాధారణ జీవితం గడుపుతూ వారి సంస్కృతి సాంప్రదాయాలను వారి జీవితాలను గౌరవిస్తూఆదివాసీల హక్కుల కోసం ప్రధానంగా పీసా చట్టం గ్రామసభల ను పకడ్ బంది గా అమలు చేసిన వ్యక్తి అని అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి ఆదివాసీల అభివృద్ధి కోసం అనేకసార్లు చర్చలు చేసి చట్టాల అమలు కోసం కృషి చేసిన మహనీయుడని వారి సేవలను కొనియాడారుఅభివృద్ధి ముసుగులో ప్రభుత్వాలు మైనింగ్ మాఫియా రాజకీయ నాయకులు ఆదివాసీల జీవితాలో చిచ్చు రేపుతున్న క్రమంలో ఐ ఎస్ ఎస్ అధికారిగా ఉండి కూడా ఆదివాసీల తరపున ప్రభుత్వం పై పోరాడిన మహనీయుడని గుర్తు గుర్తు చేశారు ఇప్పటికైనా ఆదివాసీలంతా ఏక తాటిపై వచ్చి ఐక్యతతో పోరాడితేనే మన హక్కులు సాధించగలమని తెలిపారు ఈ కార్యక్రమంలో కొమ్ముల బాపు ఆదివాసి నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తట్రా భీమ్రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదివాసి కొల్లాం సేవా సంఘం జిల్లా కన్వీనర్ ఆత్రం మహేష్ సంద్ర భూమయ్య తుడు %శీ% దెబ్బ మండల అధ్యక్షులు రెడ్డి లక్ష్మణ్ ఆదివాసి నాయకపోడు సేవ సంఘం కాసిపేట సంస్కృతిక కార్యదర్శి సిడం శంకర్ తుడుం దెబ్బ మండల ఉపాధ్యక్షులు బోగి పోచన్న దళిత సంఘం నాయకులు కోవ లింగు టేకం భగవంత్ రావ్ పాల్గొన్నారు

# మాచర్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

(గద్వాల డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి)గట్టు మండలం మాచర్ల గ్రామంలో భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిజిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జరిగింది జీవకోటికి జీవరాశులకు హాని కలిగించు విషపూరితమైన క్రిమిసంహారక మందులను నిషేధించాలి ప్రకృతి వ్యవసాయం చాలా మంచిది క్రిమిసంహారక మందులు వలన చిన్నపిల్లల , గర్భిణీ స్త్రీలు వయసు పైబడిన వారిపై క్రిమిసంహారక మందులు పెరాసిస్ మెదడు వ్యాపి వ్యాధి గర్భకోశ వ్యాధులు వివిధ రకాల అనారోగ్యానికి గురిచేస్తున్నాయి ప్రస్తుత డోనర్ల ద్వారా రసాయనిక మందులను పిచికారి చేస్తున్న సమయంలో మందులు గాలిలో కలిసిపోవడం వలన వ్యవసాయ అనుబంధ రంగాలలో కూలి పని చేస్తున్న కూలీలు గాలిని స్వాచించడం వలన 24 గంటలు తీరకముందే దగ్గు కళ్ళు మొఖము మంటలు రావడము అలర్జీ తయారు కావడం మొదలగున అనారోగ్యానికి గురి కావడం జరుగుతుంది. కూలీలకు ఒక రోజు వేతనము 250 రూపాయలు ఇవ్వడం వలన వారు కుటుంబ పోషణానికి ఆరోగ్యాన్ని చూపించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న అందువలన స్త్రీ పురుషులకు సమాన వేతనాలు ఒక రోజుకి 850 రూపాయలు ఇవ్వాలి కూలీలను నైపుణ్యత కలిగిన కూలి కార్మికులుగా



గుర్తించి వారికి కార్మిక కార్డులు ఇవ్వాలి స్త్రీల పైన లైంగిక వేధింపులు శ్రమ దోపిడి గురవుతూనే ఉంటుంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పల్లె గ్రామాలు బాగుంటే దేశం బాగుంటుంది పని చేసేవారు ఆరోగ్యంగా పనికి తగ్గ వేతనాలు పొందడానికి ప్రతి మానవుని యొక్క హక్కుగా ఉంటుందని ఆయన తెలిపారు ఒకరి దయదాక్షల మీద రోజువారి కూలీ పని పైన ఆధారపడి చదువు విద్య వైద్య ఆరోగ్యము పెంచుకొని దేశానికి తోడ్పడాలని కూడా తెలపడం జరిగింది ఇటి కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సంఘం లీడర్ మాల మహేశ్వరి నర్సమ్మ పద్మ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లావణ్య గ్రామ పెద్దమనుషులు యువకులు యవ్వనస్తులు కూలీలు అందరు పాల్గొనడం జరిగింది

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళు లర్పించిన సామాజిక సేవా సమితి అధ్యక్షులు గజ్జి సదయ్య



శాయంపేట 06 (వుదయం ప్రతినిధి ) రోజున శాయంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి. అంబేద్కర్ సామాజిక సేవా సమితి అధ్యక్షులు గజ్జి సదయ్య గార్ల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. సదయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని భారత ప్రభుత్వం మహాపరిని దివాస్ గా నిర్వహిస్తున్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన బాల్యం నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని మంచి నీళ్లు తాగడానికి కూడా ఎన్నో వివక్షలను ఎదుర్కొని మొక్కుపోని ధైర్యంతో అక్షరం తన ఆయుధంగా చేసుకొని అంటరానితనాన్ని కుల వ్యవస్థ నిర్మూలన గురించి పోరాడి అంటరానితనంపై ఎక్కుపెట్టిన మన అంబేద్కర్ భారత రాజ్యాంగ రచన సమయంలో కమిటీలో ఏడుగురు సభ్యులైనప్పటికీ ఒక సభ్యుడు మరణించగా వేరువేరు కారణాలతో మిగతా సభ్యులు సహకరించక పోయిన భారమంతా తన భుజాలపై వేసుకొని బాధ్యత నిర్వహించి భారత రాజ్యాంగ నిర్మాతగా రాజకీయ నేతగా తొలి దళిత న్యాయశాఖ మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించి అన్ని కులాల ప్రజలకు రాజ్యాంగంలో సమాన హక్కులు కల్పించి రిజర్వేషన్లు కల్పించి ఓటు హక్కును కల్పించి కొందరి వాడు కాకుండా అందరివాడుగా ఆర్థిక సామాజిక సాధికారత కొరకు చివరి వరకు పోరాడిన వ్యక్తి అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయునికి శాయంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. జై బీమ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అమరహే అంబేద్కర్ జై భీమ్

ఈ కార్యక్రమం అనంతరం శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్. డాక్టర్ సాయి కృష్ణ. తదితరులు పాల్గొన్నారు

# నిధులను సద్వినియోగం చేసుకోవాలి

నడికూడ, డిసెంబర్ 6 (వుదయం ప్రతినిధి): ప్రజలు ఈజీఎస్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని పీడీ మేన శ్రీను అన్నారు. నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో పశువుల పాక నిర్మాణానికి ఆయన గురువారం భూమి పూజ చేశారు. గ్రామంలోని నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ " రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ నిధుల ద్వారా అందిస్తున్న సబ్సిడీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నర్సరీలలో బ్యాగులలో మట్టిని నింపి విత్తనాలను నాటాలని మొక్కల ఎదుగుదలకు సంరక్షణ చర్యలు తీసుకో వాలని అన్నారు. మండలంలోని అన్ని జీపీలలో ఈ కార్యక్రమం వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీని వాస్, పంచాయతీ కార్యదర్శి భార్గవి, ఏపీవో విద్యావతి, వీసీ రజనీకాంత్, టీఏ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**లీడ్ ఫౌండేషన్ పుస్తక మిత్ర సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు.**

**గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎంఈఓ శ్రీదేవి.**





ఖానాపురం డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామ శివారు ఆదర్శ పాఠశాలలోని లీడ్ ఫౌండేషన్ పుస్తక మిత్ర సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని మండల విద్యాశాఖ అధికారిని శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని మించిన గొప్ప నిధి విద్యార్థులకు మరొకటి లేదన్నారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయంలో ఉండే పుస్తకాల నిధిని సద్వినియోగపరుచుకున్న విద్యార్థులే నిజమైన సంపన్నులు అవుతారని విద్యార్థులకు తెలిపారు. 50 వేల రూపాయల విలువ గల పుస్తకాలను గ్రంథాలయానికి సమకూర్చిన ఆంగ్ల ఉపాధ్యాయుడు కాసుల రవికుమార్ ను ఎంఈఓ తోపాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త సింగిలి నాగరాజు, పాఠశాల ప్రిన్సిపల్ పెర్క సునీత, సుదర్శనచారి, ఉపాధ్యాయ బృందం శ్రీధర్, మల్లికార్జున్, రాజేంద్రప్రసాద్, విగ్నేశ్వర్, రాజేందర్, రాజ్ కుమార్, నర్సయ్యాచారి, వేణు, జేవియర్, పద్మావతి, స్రవంతి, సయారా, నిర్మల, రాధిక, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మద్నూర్ సామూహిక మండల అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం రేపు అనగా శనివారం(07-12-24) ఉంది. కావున ఈ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుండి భిక్ష (అన్నప్రసాద) కార్యక్రమం 4 గంటల వరకు ఉంటుంది. కాబట్టి భక్తులు ఇటి కార్యక్రమనికి భక్తులు విజవంతం చేయాలి అయ్యప్ప సేవాసమితి.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి /డిసెంబర్ 06వుదయం పతినిధి :- మోత్కూర్ పురపాలక సంఘ పరిధిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి శ్రీయుత గౌరవనీయులైన శాసనసభ్యులు శ్రీ మందుల సామేల్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో శ్రీయుత చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహా రెడ్డి మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ , వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య , గౌరవ కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు, పుర ప్రముఖులు మరియు అంబేద్కర్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ లో అంబేద్కర్ వర్ధంతి

మంథని, డిసెంబర్06(వుదయం ప్రతినిధి): సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ కల్లెపల్లి జానీ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీడీవో దివ్యదర్శనరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరుకొండ పేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



ఊర్కొండ డిసెంబర్06(వుదయం ప్రతినిధి): ఈరోజు ఉర్కొండ పేటలో గ్రామ మాజీ వార్డ్ సభ్యులు సిద్ధు అధ్యక్షతన భారత రాజ్యంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈరోజు ఉర్కొండ పేట బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి టెంకాయ కొట్టి ఘనంగ నివాళులు అర్పించిన గ్రామ మాజీ సర్పంచ్ లు అనితనాగోజీ. కృష్ణగౌడ్.శ్రీనువాసులు. గ్రామ మాజీ వార్డ్ సభ్యులు ఆజార్ గ్రామ సెక్రటరీ కరోబార్ జహీర్ గ్రామ పెద్దలు వాహిద్దోదీన్ మనోహర్ రెడ్డి. అంజయ్య. రవి మరియు గ్రామ యువకులు అఖిల్. మసూమ్ బాబా అంబేద్కర్ యుజన సంఘం నాయకులూ రాజేష్.అంజి బాబు . మల్లేష్.నాగరాజు.రాజు.కృష్ణ . తది తరులు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలే లక్ష్యం

**– కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**

**– గ్రీన్‌వర్క్‌బయో ఆధ్వర్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పాలిమర్స్ ఆవిష్కరణ**




హైదరాబాద్, డిసెంబర్ 6, 2024: పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. గ్రీన్‌వర్క్‌బయో, సీఎస్ఐఆర్ – ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సహకారంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన ఉత్పత్తులను హైదరాబాద్‌లోని హబ్సిగూడ స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమస్యలను ఎదుర్కొనడంలో విజ్ఞాన ఆధారిత పరిష్కారాలకు ఎంతో ప్రాముఖ్యత కలదన్నారు. సీఎస్ఐఆర్ – ఐఐసీటీతో గ్రీన్‌వర్క్ బయో సహకారం సాంకేతికత ద్వారా స్థిరమైన అభివృద్ధిని ఎలా నడిపించగలదో చూపిస్తుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించే మా ప్రయత్నాలలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని తెలిపారు. ప్రపంచంలోని పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి సైన్స్, టెక్నాలజీ సామర్థ్యం ఎనలేనిదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పచ్చదనం వైపుగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడే కార్యక్రమాలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వంగా ఉందన్నారు. గ్రీన్‌వర్క్‌బయో ఉత్పత్తులు ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా మన సామూహిక పోరాటంలో ముందడుగు అన్నారు. ఈ సందర్భంగా గ్రీన్‌వర్క్‌బయో డైరెక్టర్ రిషికా రెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్పత్తులు ప్రపంచ ప్లాస్టిక్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఒక ముందడుగు అన్నారు. పర్యావరణ స్పృహతో నిర్ణయాలు తీసుకునేలా ప్రజలను శక్తివంతం చేస్తాయన్నారు. సీఎస్ఐఆర్ – ఐఐసీటీ సహకారంతో అభివృద్ధి చేసిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం, ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలలో సానుకూల మార్పును తీసుకురావడంపై ప్రభావం చూపుతున్నామని తెలిపారు. ఈ ఆవిష్కరణ ఒక గ్రీన్ వరల్డ్ సృష్టించడంలో మా నిబద్ధతకు నిదర్శనమన్నారు

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



సంగెం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడని అన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఆయన ఉన్నత ఆశయాల నెరవేర్పుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కెర రఘు, బాబు, కీసరి వీరన్న, మదినేని రమేష్, కంచం అశోక్, డబ్బేటా రాజు, శ్రీరాముల బాబు, కొనుకనూరి సురేష్, డబ్బేట యాకన్న, తోట వీరస్వామి, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# గణిత టాలెంట్ టెస్టు విజేతలకు బహుమతుల పంపిణీ.



రాజపేట, డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి : రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో గణిత టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రథమ శ్రావణి, సౌజన్య , ద్వితీయ బహుమతి సాయి ప్రీతం , తృతీయ స్థానంలో అక్షయ నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ చందా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో బాగా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు పొందగలరని ఆకాంక్షించారు. విజేతలకు కే . అమరేందర్ రెడ్డి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సట్టు జయంత , మండల గణిత కన్వీనర్ పి.రాంప్రసాద్, పరమేష్, గణేష్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి అభినందించారు.

# ఈనెల 7న మద్నూర్ కి మంత్రి జూపల్లి కృష్ణారావు.



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా కామారెడ్డి జిల్లాలోని మొట్ట మొదటి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మద్నూర్ మండలానికి మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తెలిపారు. ఈ పాఠశాల ప్రాజెక్టు నిర్మాణం రూ.305 కోట్లతో నిర్మాణం పనులు జరుగుతాయని అన్నారు. ఈ నెల 7న రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి, కామారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా శంకుస్థాపన మరియు మద్నూర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని.మొట్టమొదట కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గం లోని మద్నూర్ మండలానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నివాళు లర్పించి భూపాల్ పల్లి ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



శాయంపేట డిసెంబర్06(వుదయం ప్రతినిధి): ఈరోజు శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా శాయంపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి నివాళులర్పించారు. మాట్లాడుతూ.. మన భారత రాజ్యాంగం అన్ని రాజ్యాంగంలో కెల్లా అతి పెద్ద రాజ్యాంగం అని అన్నారు. అంబేద్కర్ పేద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం పోరాడారని, ఆయన గొప్ప మానవతా వాది అని తెలిపారు. యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి



పెద్దవంగర, డిసెంబర్ 6 ( వుదయం ప్రతినిధి):భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతిని మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సామాజిక అసమానతలు రూపుమాపేందుకు తన జీవితాంతం పోరాడారని తెలిపారు. దేశానికి విస్తృత రాజ్యాంగం అందించడానికి చేసిన కృషి మరువలేనిదని, అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, అంబేద్కర్ పోరాటం లక్షల మందిలో స్ఫూర్తి నింపిందని అన్నారు.

మహనీయుని ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనపురం శ్రీనువాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జాను, మార్కెట్ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, దుంపల ఉప్పలయ్య, దంతలపెల్లి ఉపేందర్, జాటోత్ వెంకన్న,బానోత్ వెంకన్న,బోనగిరి లింగమూర్తి,చిలుక సంపత్,అంజయ్య, దేవా,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి.



రాయపర్తి డిసెంబర్ 6 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్, ప్రధాన కార్యదర్శి గారే శ్రీనివాస్,బిసి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి బోట్ల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిల్లా సుధీర్ రెడ్డి , ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు వశపాక కుమార్ , ఊకల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి పోలెపాక బిక్షపతి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపకర్త భారతీయ న్యాయవాది ఆర్థికవేత్త సంఘసంస్కర్త అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషిచేసిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం గాడి పెల్లి యాకన్న, మండల నాయకులు మల్యాల నరసింహమూర్తి, పూస మధు, మచ్చ రమేష్, అయిత లక్ష్మణ్ ,గుగులోత్ యాకుబ్ నాయక్, సంకినేని ఎల్ల స్వామి, ఉబ్బని సింహాద్రి, ఐత కుమార్, అయిత యాకయ్య, గారే ప్రవీణ్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



సంగెం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): ప్రపంచ మేధావి, రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను, స్మరించుకుంటూ మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మౌనం పాటించి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఆయన ఉన్నత ఆశయాల నెరవేర్పు కై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దామ్మెర మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం భావ ప్రకటనకు సమ సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పితా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమాజ నిర్మాణంలో బాబా సాహెబును ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్ నాలెడ్జిగా గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరి రాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు బాషిపాక రామ్ జ్యోతి, కలకోట్ల యకంభ్రం, నార్లవాయి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు దామెర మనోహర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మొలుగూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కి కష్టాలో చ్చాయి డెంటిస్టు డాక్టర్లు ఉన్న వైద్యం మాత్రం నీల్...

*కలెక్టర్, పిఓ రాత్రిపూట డాక్టరు ఉండాలని ఆదేశాలు జారి... అందుబాటులో ఉండని డాక్టర్లు.*







పినపాక నియోజకవర్గం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎంతో పేరు ఉన్నటువంటి బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు నామమాత్రంగా సాగుతున్నాయి. ఆసుపత్రి వర్గాలు అనేక విమర్శలు ఆరోపణలు ఎదుర్కొంటున్న పరిస్థితి. గతంలో ఐటిసి రోటరీ క్లబ్ వారు అందజేసిన సామాగ్రి బూర్గంపాడు ఆసుపత్రిలో వసతులు లేని కారణంగా మణుగూరు కి పంపించినట్లు అధికారికంగా డాక్టర్లు చెబుతున్నారు. ముగ్గురు డెంటల్ డాక్టర్లు ఉన్న పంటి రోగంతో వచ్చే రోగులకు వైద్య సేవలు నామ మాత్రమే ప్రస్తుతం అందుతున్నాయి అందుకు కారణం అక్కడ ఎటువంటి సామాగ్రి లేకపోవడంతో ఈ యొక్క పరిస్థితి కొనసాగుతోంది. అంతేకాకుండా ఇటీవల ఔట్సోర్సింగ్ భర్తీలలో కూడా జరిగాయని విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి. కానీ ఔట్సోర్సింగ్ భర్తీలో మా పాత్ర ఉండదని వైద్య విభాగం తెలియజేస్తుంది.

ఇక్కడ ప్రస్తుతానికి మేజర్ వైద్య సేవలు ఏమీ జరగలేదు నామమాత్రపు వైద్య సేవలు మాత్రమే అందుతున్నాయి భవనం మొత్తం పూర్తిస్థాయిలో దెబ్బతిని పెచ్చులు ఉడుతూ ఇబ్బందులు పడుతున్నట్లు డాక్టర్లు వెల్లడిస్తున్నారు. 2.7 కోట్ల రూపాయల నిధులు మంజూరి అయినట్లు కొత్త హాస్పిటల్ నిర్మాణం త్వరలోనే జరిగితే పూర్తిస్థాయిలో రోగులకు వైద్య సేవలు అందిస్తామని బూర్గంపాడు డాక్టర్ ముఖ్యంగా తెలియజేస్తున్నారు. 2.7 కోట్లు నిధులు నూతన ఆసుపత్రి భవనానికి ప్రభుత్వం మంజూరు చేసినట్లు త్వరలోనే భవనం నిర్మాణం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నారు.రాత్రి పూటఅందుబాటులో డాక్టర్లు.. రోటరీ క్లబ్బు లో ప్రాజెక్ట్ ఆఫీసర్ కలెక్టర్ గతంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రాత్రి సమయంలో తప్పనిసరిగా డాక్టర్లు ఉండాలని ఆదేశాలు జారీ చేశారు కానీ సాయంత్రం 6 గంటల వరకే డాక్టర్లు ఉంటున్నట్లుగా ఆసుపత్రి లో డ్యూటీ డాక్టర్ తెలియజేస్తున్నారు. అందుకు కారణం ఇక్కడ వసతులు లేరు కారణంగా రాత్రిపూట ఉండలేని పరిస్థితిని తెలుపుతున్నారు. మూడు గంటల తర్వాత డాక్టర్లు ఉండడమే విమర్శలు కూడా ఉన్నాయి. పబ్లిక్ టాయిలెట్స్ ఉన్న అవి తమకు అనుకూలంగా లేవని బిల్డింగ్ మొత్తం కూడా పాత బడి పేచ్చులు కరెంటు సదుపాయం లేని పరిస్థితులు ఉన్నాయని అందువల్లే పూర్తిస్థాయిలో సేవలు రోగులకు అందజేయలేకపోతున్నామని సంబంధిత డాక్టర్లు సిబ్బంది తెలియజేస్తున్నారు.

# తానూర్ పోలీస్ స్టేషన్లో ఘనంగా డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 68వ వర్ధంతి

**ఎస్సై డి రమేష్**



నిర్మల్ జిల్లా తానూర్ మండలం డిసెంబర్ 06 వుదయం విలేఖరిమండలం కేంద్రం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై డి రమేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డిసెంబర్ 6న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై డి రమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి,రక్షణ,నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్" గా గుర్తించారని తెలిపారు. మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు.సమాజంలో అణగారిన పేద వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఇందులో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అదనపు తరగతి నిర్మాణ పనులకు బోథ్ ఎమ్మెల్యే భూమి పూజ

బోథ్, డిసెంబర్06(వుదయం ప్రతినిధి): నెరడిగొండ మండలంలోని వెంకటపూర్ గ్రామంలో పాఠశాల మరమ్మతులు, నూతన అదనపు తరగతి గది కోసం 17. 70 లక్షలతో నిధులతో చేపట్టనున్న నిర్మాణ పనులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు



కమలాపూర్ డిసెంబర్ 6 (వుదయం ప్రతినిధి) హానుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో గురువారం రాత్రి మండలేశ్వర దేవాలయంలో స్వామివారి మరియు అమ్మవారి విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు ఈ సమాచారం తెలుసుకున్న మండల బిజెపి అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని స్థానిక ప్రజలను వివరాలను అడిగి తెలుసుకున్నారు రాత్రి ఎవరూ లేని సమయంలో మండలేశ్వర ఆలయంలో విగ్రహాలను శిరచ్ఛేదనం చేసి ముక్కలుగా విరగొట్టారు ఇది దొంగతనం కోసం చేసిన పనిగా లేదని హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా అన్య మతస్తులు దేవాలయం పై దాడి చేశారని వారు గుర్తించారు కమలాపూర్ మండలంలో గత కొన్ని రోజులుగా హిందూ దేవాలయాలపై దొంగతనాలు మరియు దాడులు జరుగుతున్నాయి అని వారు గుర్తు చేశారు ఇదే శనిగరం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం రాములవారి దేవాలయంలోని పంచలోహ విగ్రహాలు ఎత్తుకెళ్లారని చెప్పారు ఇప్పటివరకు పోలీసులు విగ్రహాలు దొంగతనం చేసిన వారిని గుర్తించలేదని అదేవిధంగా గోపాల స్వామి గుడిలో స్వామివారి పట్టు వస్త్రాలు ఎత్తుకెళ్లారని అంబాల గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయంలో చోరీ జరిగిందని వరుస సంఘటనలు చూస్తుంటే కావాలని కొందరు వ్యక్తులు హిందువుల దేవాలయాలను టార్గెట్ గా చేసుకొని ఈ కార్యక్రమాలు జరుపుతున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటినుండి హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయని వారు అన్నారు వాటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు హిందువుల ఓట్లు కావాలి కానీ హిందువుల మనోభావాలు అక్కర్లేదా అంటూ ప్రభుత్వ పనితీరును విమర్శించారు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి హిందూ దేవాలయాలను రక్షించాలని అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక హిందూ భక్తులు కొండూరి శ్రీనివాస్ వరికోలు రాజేందర్ గూడూరు ప్రసాద్ బండి పవన్ రాజేందర్ శరత్ జయశంకర్ తదితరులు ఉన్నారు

"కమలాపూర్ మండలంలో పోలీస్ నిఘ వైఫల్యం"

కమలాపూర్ లో వరుస దొంగతనాలు జరుగుతున్న పోలీస్ వ్యవస్థ నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటుందని రాత్రివేళలో పూర్తిస్థాయిలో పెట్రోలింగ్ నిర్వహించడం లేదని అదేవిధంగా కమలాపూర్ లాంటి మేజర్ గ్రామపంచాయతీలో మరియు గ్రామాలలో ఎక్కడ కూడా సి సి కెమెరాలు సరిగా లేకపోవడం కమలాపూర్ మండలంలో దొంగలకు కలిసచ్చే విధంగా పరిస్థితులు ఏర్పడుతున్నాయి అని ప్రజలు భావిస్తున్నారు పోలీసులు ఇకనైనా చర్యలు చేపట్టి దొంగల భారీ నుండి ప్రజలను అదేవిధంగా హిందూ దేవాలయాలను కాపాడాలని కోరుకుంటున్నారు

# భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)

## తెలంగాణ రాష్ట్ర కమిటీ ద్రోహి ఇచ్చిన సమాచారంతో

పినపాక నియోజకవర్గం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): డిసెంబర్ 1వ తేదీన ములుగు జిల్లా, ఏటూర్ నాగారం మండలం, చల్పాక గ్రామ పంచాయితీ అడవుల్లోపోల్ కమ్మ వాగు వద్ద తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు ఏడుగురి విప్లవకారులకు విషమిచ్చి అతి కిరాతంగా చంపారు. నవంబర్ 30వ తేదీసాయంత్రం ఏడుగురితో వున్న మా దళం చల్పాక పంచాయితీలో వున్న వలస ఆదివాసీ గ్రామాన్ని కలిసి నమ్మిన వ్యక్తికి తినడానికి భోజనాలు ఏర్పాటుచేయమని చెప్పారు. ముందుగానే పోలీసులకు అప్రోవర్ గా మారిన ఇన్ఫార్మర్ ద్వారా భోజనంలో విషం ఇచ్చి స్పృహం కోల్పోయే లాగా చేశారు.స్పృహా కోల్పోయిన కామ్రేడ్స్ ను పట్టుకుని చిత్రహింసలు పెట్టి తెల్లవారురుఝామున 4 గంటలకు అతి సమీపం నుండి కాల్చి చంపారు. శతృవు మోస పూరిత పథకంలో చిక్కి అమూల్యమైన కామ్రేడ్స్ కురుసం మంగు పాపన్న, బద్రు (తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు), ఏగోలపు మల్లయ్య(మధు, కోటి జెఎండబ్ల్యూపీ డివిజన్ కమిటీ సభ్బుడు), ముచాకీ అందాల్ కరుణాకర్ (ఇల్లెందు నర్సంపేట్ ఏరియా కమిటి సభ్యుడు),ముచాకీ బూమే జమున (ఏరియా కమిటీ సభ్యురాలు), పూనెం చోటు కిశోర్( రీజినల్ కంపెనీ -2 మొదటి ప్లటూన్ పార్టీ కమిటి సభ్యుడు),కర్తం కామాల్ (రీజినల్ కంపెనీ-2లోని రెండవ ప్లటూన్ సభ్యుడు), కా. జైసింగ్ (ఏటూర్ నాగారం-మహదేవ్ పూర్ ఏరియా దళం సభ్యుడు)లు ప్రాణాలర్పించారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరకులకు పేరు పేరున తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తున్నది.కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన పాశవిక హత్యకాండను తీవ్రంగా ఖండిస్తూ డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్త బంద్ కుపిలుపునిస్తున్నది. యావత్ పీడత ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యాలయాలు, తదితర వ్యాపార సంస్థలు బందును పాటించి జయప్రదంచేయాలని కోరుతున్నది. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తి బాధ్యత వహించాలి. ఘటనపై న్యాయ విచారణ జరిపిబాధ్యులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేట్లకు అత్యంత విశ్వాసంగా కొమ్ముకాస్తుంది. వారి లాభాలకోసమే దోపిడి విధానాలను అమలు చేస్తున్నది. అందులో భాగంగానే ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డంకిగా మారిన ప్రజా ఉద్యమాలనుఅణిచివేయడానికి ప్రజా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు పార్టీని, పార్టీ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఆపరేషన్ కగార్ ను కొనసాగిస్తున్నారు. దామెరతోగు, రఘునాథపాలెం, పోల్ కమ్మ వాగు వంటి వరుస ఎన్ కౌంటర్ల పేరుతో హత్యలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్పార్టీ కొనసాగిస్తున్న ఈ పాశవిక దాడులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలని కోరుతున్నాము.

# జిల్లాలో సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి,

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం,




నాగర్ కర్నూల్ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి) గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. శుక్రవారం సీఎం కప్ పోటీల సన్నద్ధతపై జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...... ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 7,8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో, 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. జిల్లా స్థాయి విజేతలకు ఈ నెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్‌కి సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామీణ స్థాయి క్రీడలను బలోపేతం చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారన్నారు. గ్రామ, మండల స్థాయి క్రీడలను తప్పనిసరిగా క్రీడా మైదానాల్లోనే ఏర్పాటు చేయాలన్నారు. అందుకు కావలసిన ఏర్పాట్లను చేయాలని డిపిఓను ఆదేశించారు. క్రీడల నిర్వహణాకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో వినియోగించుకునే వెసులుబాటును కల్పించాలని డిఈఓకు సూచించారు.జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడలను నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ లలో నిర్వహించే ఆయా క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత మున్సిపల్ కమిషనర్లతో చేయించాలని సూచించారు.స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్రస్థాయిల్లో 36 క్రీడా అంశాల్లో పోటీలు ఉంటాయని డీవైఎస్‌వో సీతారాం నాయక్ తెలిపారు.ఈ సమావేశంలో డీఈవో రమేష్ కుమార్ జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్ నాగర్ కర్నూల్ మునిసిపల్ కమిషనర్ నరేష్ కుమార్, పాఠశాల క్రీడల నిర్వహణ కార్యదర్శి పాండు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ అమరేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.

శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ బాదావత్ సంతోష్ పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహోన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు, మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కోరారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆశలకు అనుగుణంగా మనందరం ముందుకు సాగాలన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక తదితర రంగాల్లో అణగారిన వర్గాలకు సమాన వాటా సమన్యాయం దక్కేలా రాజ్యాంగాన్ని పొందుపరచడం లో బాబాసాహెబ్ కనబరిచిన దార్శనికత మహోన్నతమైన దని జిల్లా కలెక్టర్ కొనియాడారు. అంబేద్కర్ సూచించిన బోధనలు, ఆలోచనలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, డిపిఓ రామ్మోహన్రావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్ చిన్న కిష్టయ్య, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఉపాధ్యాయులకు అండగా టీఎస్ ఏటీఎఫ్

## మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భిక్షం



కొత్తగూడ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి ): ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల యొక్క సమస్యలకు పరిష్కారించే దిశగా, ఉపాధ్యాయుల యొక్క హక్కుల కొరకు నిరంతరం రాజీ లేని పోరాటాలు చేస్తూ , ఉపాధ్యాయులకు అండగా ఎల్లపుడూ టీఎస్ ఏటీఎఫ్ ఉంటుందని జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం పేర్కొన్నారు. శుక్రవారం నాడు టీఎస్ ఏటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం ముందు కొత్తగూడ మండల అధ్యక్షులు భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై , జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన బిక్షం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఉపాధ్యాయుల యొక్క సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించే దిశగా ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఉండేటటువంటి హక్కులను , మరియు చట్టాలను అమలుపరిచే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని, అదేవిధంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ ద్వారా గిరిజన ప్రాంతంలో ఉండేటువంటి నిరుద్యోగులకు మరియు బడుగు బలహీన వర్గాలకు తీరని నష్టం జరుగుతుందని ఈడబ్ల్యూఎస్ కోటలో రిజర్వేషన్ల విషయంపై ప్రభుత్వాలు పునరాలోచించాలని అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా న్యావరమైనటువంటి కోటాను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల అధ్యక్షులు మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గట్టి సమ్మయ్య, కొప్పుల నాగేశ్వరరావు, పులుసం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

## – బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



రామకృష్ణాపూర్ /డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి)రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూఆర్థికవేత్త,న్యాయకోవిదుడు,రాజనీతిజ్ఞుడు,భారత రాజ్యాంగంలో కీలక పాత్రధారి,అంటరానితనం,వివక్షలపై పోరాటం చేసిన భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు.భారత దేశ ఔన్నత్యాన్ని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత కీర్తి శిఖరం,సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించి అణగారిన వర్గాల ఆర్థిక సామాజిక సాధికరిత కోసం తన జీవితం చివరి వరకు పోరాటం చేసిన యోధుడు భారత రత్న "డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ " అని అన్నారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు రేవల్లి ఓదేలు,జిలకర మహేష్,బోయినపల్లి అనిల్ రావు,నాయకులు అలుగుల సత్తయ్య,జక్కన్న బోయిన కుమార్ యూత్ విద్యార్థి నాయకులు చంద్ర కిరణ్,లక్ష్మీకాంత్,సాయి కృష్ణ,శివ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రక్షణకై పోరాడుతూ మనువాదుల కుట్రలను ఎండ కట్టండి



కొత్తగూడ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి ):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గంగారం గూడూరు మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నేడు మనువాదులు అనేక కుట్రలు చేస్తూ రాజ్యాంగాన్ని సవరిస్తూ అంతిమంగా మనువాదులకు అనుకూలమైన మణువు రచించిన మనువాద సిద్ధాంతాన్ని అమలులోకి తేవడం కోసం అనేక ప్రయత్నాలను కొనసాగిస్తూ ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ భారత ప్రజలను పక్కతోవ పట్టించడం కోసం కృషి చేస్తూ వారు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన వారిపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో దేశ ప్రజలకి సర్వసత్తాక సామ్యవాద లౌకిక గణతంత్ర రాజ్యాంగం దృఢంగా ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ సామాన్య పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక పౌర ప్రజాస్వామిక హక్కులను కలిగి ఉన్న భారత రాజ్యాంగం

ను రక్షించుకోవడంలో దానిని కాపాడుకోవడంలో భారత ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బుర్కా బుచ్చు రాములు, యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు,గజ్జి సోమన్న, తాళ్ల పెల్లి ప్రభాకర్ ( రాయుడు) తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని సమున్నతంగా కాపాడుతున్న మహనీయుడు నరేంద్ర మోడీ

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



హైదరాబాద్ డిసెంబర్ 6 : డిసెంబర్ రాజ్యాంగ స్ఫూర్తిని సమున్నతంగా కాపాడుతున్న మహనీయుడు నరేంద్ర మోడీ అని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు.శుక్రవారం నాంపల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సభను దేశవ్యాప్తంగా ప్రజానీకమంతా జరుపుకుంటున్నారు.రాజ్యాంగాన్ని కాపాడండి అని కొంత మంది రాజకీయ వక్తలు కుట్రపూరిత ప్రయత్నం చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని సమున్నతంగా కాపాడుతున్న మహనీయుడు నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, పార్లమెంట్లో అడుగు పెడుతున్నప్పుడు రాజ్యాంగానికి మొక్కి రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేస్తానని ప్రతిజ్ఞ పునిన మహనీయుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు.ఈ దేశంలో ఉత్పత్తి అయిన సమస్త సంపద, సమస్త ప్రజల అవసరాలను తీర్చాలని చెప్పిన మహనీయుడు అంబేద్కర్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలని చెప్పిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి ఆశయాలని గుర్తు చేసుకొని వాటిని అమలు చేయడం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# రక్తదానం చేసిన కౌన్సిలర్ గోలి మహేష్

వేములవాడ, డిసెంబర్06(వుదయం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన 27వ వార్డు కౌన్సిలర్ గోలి మహేష్ ఏకంగా 35 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. చిన్ననాటి నుండే ఎదుటివారికి కష్టం వస్తే తోడుగా నిలిచే మనస్తత్వం. చాలామందికి రక్తదానం చేసి ప్రాణదాతగా పేరు తెచ్చుకున్నారు. 2010వ సంవత్సరం నుండి 2024 వరకు 35 సార్లు ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఇతరుల ప్రాణం కాపాడి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పంపిణీ.






ధర్మసాగర్ డిసెంబర్06(వుదయం ప్రతినిధి): ఈ రోజు ధర్మసాగర్ మండలంలో మల్లకుపల్లి గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో పదో తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు యంపిడిఓ ధర్మసాగర్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణి చేయడం జరిగింది. ఆ తరువాత పాఠశాల లో మధ్యాహ్నం భోజనమ్ ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన యంపిడిఓ సంతృప్తి వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో జెడ్పిహెచ్ ఎస్ మరియు ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులను అభినందించిన ఎమ్మెల్యే మందుల సామేల్:



తుంగతుర్తి/ శాలిగౌరారం, డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి): తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా వేముల గోపినాథ్, శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బొల్లికొండ గణేష్ లు ఎన్నిక అయ్యారు. ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులను తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శుక్రవారం రోజు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యూత్ కాంగ్రెస్ను బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, గూని వెంకటయ్య, ఇంతియాజ్, నరిగే నర్సింహా, చింత ధనుంజయ్, బోడ అరుణ్ కుమార్, వడ్లకొండ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజలు టీడీపీ వైపు చూస్తున్నారు..

### (రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు పోగాకు జైయరామ్)



పినపాక నియోజకవర్గం డిసెంబర్06(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూర్గంపాడు మండలంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు పొగాకు జయరాం ఉపేంద్ర రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వ కార్యక్రమంలో నియోజక వర్గ స్థాయి పర్యటనలో భాగంగా భూర్గంపాడు మండలంలో పర్యటించి సారపాక ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం ఆయనమాట్లాడుతూ టి టీడీపీ తెలంగాణ సభ్యత్వ నమోదుకార్యక్రమంలో పినపాక నియోజకవర్గంలో తాతా మాధావిలత రాష్ట్రంలోనే అత్యధికంగాసబ్యత్వాలు చేసారాని కొనియాడారు .తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనను వ్యతిరేకించి టీడీపీ వైవు చూస్తున్నారని త్వరలోనే అధికంగా చేరికలు కూడా వుంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ ఇంచార్జి తాతా మాధవిలత టీడీపీ మహిళా కార్యకర్తలు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం కప్ డిసెంబర్ 10-2024 ప్రారంభం

## ఎమ్ పి డి ఓ.వెంకటయ్య

(అలంపూర్ డిసెంబర్ 6 వుదయం ప్రతినిధి ) అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్ 2024 ఆటల పోటీలను తేదీ 10/12/24, మరియు 12/12/24 లలో అయిజ లోని శ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆలయము మైదానంలో నిర్వహించడం జరుగుతుంది. కావున అందరూ క్రీడాకారులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకొని క్రీడలను విజయవంతం చేయగలరని కోరనైనది. ఆటల పోటీలలో పాల్గొనుటకు చివరి తేదీ 9/12/24 ఉదయం 11 గంటల వరకు టీముల లిస్టు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

ఆసక్తి కల క్రీడాకారులు ఆన్లైన్ లో ఎంట్రీ చేసుకొనవలెనని ఎమ్ పి డి ఓ.వెంకటయ్య తెలిపారు.

# రిజర్వేషన్లు లేకపోతే నేను ఎమ్మెల్యేను కాకపోదును... మందుల సామేల్:

తుంగతుర్తి నియోజకవర్గం, డిసెంబర్ 6, (వుదయం ప్రతినిధి): రిజర్వేషన్లు లేకపోతే నేను ఎమ్మెల్యేను కాకపోదునని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తిరుమలగిరి, నాగారం, శాలిగౌరారం మండల కేంద్రాల్లోని అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ మేధావులలో ఒకరైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత దక్కుతుందని అన్నారు. ధనిక,పేద అనే తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తని,



ప్రజాస్వామ్యం ద్వారానే వ్యక్తి కావాల్సిన హక్కులు, విధులు లభిస్తాయని అన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకో వాలి.

## నేటి యువత అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలు కొనసాగించాలి.

భూపాలపల్లి డిసెంబర్06(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలోఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతివేడుకలు. ఘనంగా నిర్వహించారు . భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి , ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అని, నేటి యువత ఆ మహానీయుని ఆలోచనలు ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని తహశీల్దార్ విజయలక్ష్మి , తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్యఅన్నారు. శుక్రవారం రోజున జయశంకర్ జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అధ్యక్షతన భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా తహశీల్దార్ విజయలక్ష్మి , ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల ,మల్లయ్య ఎమ్మార్పిఎస్ టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య విచ్చేసి మాట్లాడుతూ .. భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహానీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ని అన్నారు, భారత రాజ్యాంగం ద్వారా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందడమే కాకుండా ఈ రాజ్యాంగం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



పరిపాలనను కొనసాగిస్తున్నాయని తెలిపారు . మనకు హక్కులు విధులు స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం, రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడని, ఆయన చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. దేశం కోసం ప్రజల కోసం తన జీవితాన్ని తన కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగ మూర్తి అని తెలిపారు. సమాజంలో అంటరాని తనం, కుల వ్యవస్థను రూపుమాపేందుకు, అందరి సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేశాడని చెప్పారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారి ఆలోచన విధానాలను ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య దళిత సంఘాల నాయకులు మారపెల్లి రాజ కొంరయ్య ఎలుకటి రాజయ్య కోల్గూరి సతీష్ పాలకొండ రాజయ్య గాదం దామోదర్ దొంతుల శ్రీనివాస శాస్త్రాల కిరణ్ కొల్లూరి సదానందం రేణుకుంట్ల రాము కొల్లూరి. సారయ్య మచ్చ శ్రీకాంత్ మచ్చ సారయ్య మచ్చ సరోత్తం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసుశాఖలో హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయం

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి) పోలీసు శాఖలో హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయమని ఆర్మడ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ అన్నారు.




ఎస్పి కిరణ్ ఖరే ఆదేశాలతో హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ శ్రీవివాస్ హాజరయి మాట్లాడాతూ. పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డులు అందిస్తున్న సేవలు కొనియాడదగినవని అన్నారు. విధినిర్వహణలో హెూంగార్డ్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతయుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని, చెడు ఆలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, తమ కుటుంబ పరిరక్షణ కూడా చూసుకోవాలని హెూంగార్డులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, ఆర్ఎస్ఐ సురేందర్ రెడ్డి పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, జిల్లా హెూంగార్డులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కప్ ఊర్కొండ మండల కమిటీ సమావేశం ఎంపీడీఓ



ఊర్కొండ డిసెంబర్06(వుదయం ప్రతినిధి): ఊర్కొండ మండల నాగర్ కర్నూల్ , ముఖ్యమంత్రి కప్ 2024 ఆటల పోటీలు నిర్వహణ నిమిత్తం ఊర్కొండ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అధ్యక్షతన మండల స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆటలుపోటీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా PD/ PET లకు సూచనలు చేయడం జరిగింది.

ఈ సమావేశం యందు ఎంపీడీఓ తో శ్రీ రాంకోటి, తహసీల్దార్, శ్రీ లక్ష్మణ్ నాయక్, ఎంపీఓ, శ్రీ వీరబాబు, సబ్ ఇన్స్పెక్టర్, పాల్గొనడం జరిగింది. ఎంపీడీఓ ఊర్కొండ.

# ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



జన్నారం,డిసెంబర్ 6(వుదయం విలేఖరి) అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అంబేద్కర్ సంఘం జన్నారం మండల అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్ అన్నారు.శుక్రవారం అంబేద్కర్ 65వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద గల ఆయన విగ్రహానికి పలు సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి ఏనలేనిదన్నారు.అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగ పలాలు అందించిన మహనీయుడు ఆయన అని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు వొజ్జల వామన్ కుమార్,మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాసు,డాక్టర్ బెంజిమెన్,బీసీ కేయుపిఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య,మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ,కో కన్వీనర్ మూల భాస్కర్ గౌడ్,బాలసాని శ్రీనివాస్ గౌడ్,మోకు దెబ్బ మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు ఒల్లాల నర్సాగౌడ్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్,మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్,పసివుల్లా,మామిడిపల్లి ఇందయ్య,మాజీ ఎంపిటిసి కరుణాకర్,కొండకూరి ప్రభుదాసు,బీఆర్ఎస్ నాయకులు సులువ జనార్ధన్,మాజీ వార్డు సభ్యుడు గంగన్న యాదవ్,తాళ్లపల్లి రాజేశ్వర్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అవార్డు తీసుకున్న గల్ఫ్ మహిళ మన్యం సుజాతకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆశ్రమ నిర్వాహకులు



దమ్మపేట డిసెంబర్06(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రానికి చెందిన గల్ఫ్ మహిళ మన్యం సుజాత గౌడ కు నేషనల్ అవార్డు దక్కిందిగల్ఫ్ మహిళా సేవా సంఘం స్థాపించి ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎనిమిదో సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంలో స్థాపించిన గల్ఫ్ మహిళా సేవ సంఘం అధ్యక్షురాలు మన్యం సుజాత బుజ్జి గౌడ్ కు ఆశ్రమ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆంధ్ర తెలంగాణ ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర లో పేద పిల్లలకు వృద్ధులకు వికలాంగులకు వితంతువులకి చదువుతున్న పిల్లలకి అలాగే క్రీడాకారులకు ఎంతో మందికి సహాయ సహకారాలు అందించిన ఘనత సుజాతకే దక్కుతుందని తన కష్టార్జితం లో ఎంతో మందికి సహాయం ఇచ్చి ఆదుకున్నారు అని బట్టల రూపేనా అదేవిధంగా విజయవాడ డంపింగ్ యార్డ్ లో గాని అలాగే తెలంగాణలో, చాలా కార్యక్రమాలు చేశారు కడపలో తిరుపతిలో అలాగే తెలంగాణ ఆంధ్రాలో ఒకచోట కాకుండా ఎన్నో ఆశ్రమాలలో సంస్థల్లో కలిపి మీరు కూడా పనిచేశారు, ఇప్పుడు నేషనల్ ఇంటర్నేషనల్ అవార్డులు 97 తీసుకున్నారు భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు ఎన్నో తీసుకోవాలని వారు ఆకాంక్షించారు అదేవిధంగా మీకు సపోర్ట్ చేసిన వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి జాస్మిన్, అలాగే సెక్రటరీ గాలిమహాలక్ష్మి , అలాగే బెనర్జీ , రాంబాబు , వీరలక్ష్మి , ఇలా మీకు ఎంతో మంది సహకారాలు అందించి ఈ గల్ఫ్ మహిళ సేవా సంఘాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని ఇంకా ఎంతోమందికి పేదల ఆకలి తీర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని వారన్నారు మన్యం సుజాత పేద కుటుంబంలో పుట్టి మీరు ఎందుకు కష్టాలు ఎన్నో బాధలు అనుభవించి పేదవాళ్ళకి సహాయం చేయాలని ఒక సంకల్పంతో ఈ కార్యక్రమాలు



చేస్తున్నారు ఎంతోమందికి డబ్బు ఉన్నాగాని చేయలేని పరిస్థితి డబ్బులు లేకపోయినా మీ కష్టంలో నుంచి పదిమంది ఆకలి తీరుస్తున్నారు. ఎప్పుడూ బాగుండాలి అలాగే సేవా సంఘం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మా తరఫున కోరుకుంటున్నాను వారు తెలియజేశారు

# అట్టడుగు వర్గాల ఐక్యతే అంబేద్కర్ కు ఘననివాళి.

## కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్.



భూపాలపల్లి డిసెంబర్06(వుదయం ప్రతినిధి): అట్టడుగు వర్గాల ఐక్యతలోనే అంబేద్కర్ ఆశయాలు ఉన్నాయని సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ పిలుపునిచ్చారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా పట్టణ కేంద్రంలో కార్ మార్క్స్ కాలనీలో బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ 68వ,వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలను ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని విమర్శించారు మనువాదం మనుషుల్ని ముక్కలు చేస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం చట్టం ముందు అందరు సమానులేనని పేర్కొన్నదని చెప్పారు అంబేద్కర్ ను ప్రపంచమంతా కీర్తిస్తుండగా జ్ఞాన సంపన్నుడిగా కీర్తిస్తుంటే మనదేశంలో ఒక ఉపకులం నాయకుడిగా పరిమితం చేస్తూ ఆయనను కించపరుస్తున్నారని విమర్శించారు అట్టడుగు వర్గాల రిజర్వేషన్లలో అసమాన అన్యాయం ఉండకూడదన్నారు సమానత్వం సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు నేటి బిజెపి సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని తద్వారా రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు రాజ్యాంగ రక్షణ ,రిజర్వేషన్ల పరిరక్షణ కోరుతూ రాబోయే రోజులలో సామాజిక తరగతులు సమరభేరి మోగించాలన్నారు

ఈ కార్యక్రమంలో చిలుపాక మల్లన్న చిరంజీవి హరీష్ రామకృష్ణ పాణి చంద్రయ్య భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణయే తన ధ్యేయం...

**– తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బార్కస్ బాలుర జూనియర్ కళాశాల (సి ఓ యు) డా. పసుపుల ప్రవీణ్ కుమార్**



హైదరాబాద్, డిసెంబర్ 6 (వుదయం ప్రతినిధి): గోవుల సంరక్షణ తన ధ్యేయమని భావించి ప్రతిరోజు వాటికి ఎక్కడో అక్కడ ఆహారం అందిస్తూ వాటిని ఆదరిస్తూ, వాటిని చూసుకుంటూ ఉంటాడు. ఆహారం దొరకక రోడ్లపై తిరిగాడుతూ బాధపడుతూ ఉన్న గోవులకు ఎంతో కొంత ఆహారం అందించి తృప్తిపడే మనస్తత్వం కలిగిన సుదూరస్వభావి డా. పసుపుల ప్రవీణ్ కుమార్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బార్కస్ బాలుర జూనియర్ కాలేజీ (సిఓయ్)లో పీడిగా పని చేస్తున్నారు. తను మాట్లాడుతూ గోమాత లో సకల దేవతలు కొలువై ఉంటారని గోమాతకు సేవ చేస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు.

గోవులకు సరిగా ఆహారము దొరకక రోడ్లపై ఎక్కడబడితే అక్కడ బక్క చిక్కి విగతా జీవులగా మిగిలిపోతున్నాయని బాధను వెల్లబుచ్చారు. మానవత దృక్పథంతో వాటిని రక్షించే బాధ్యత మనందరిపై ఉందని వాటిని రక్షించడంలో ముందుండాలని ఆయన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ ముమ్మాటికీ జర్నలిస్టుల పక్షమే

**-పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షమైతే ప్రమాదకరం**
**-జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం**
**-విజయవంతంగా పాతబస్తీలో సభ్యత్వ నమోదు**





హైదరాబాద్ వుదయం ప్రతినిధి డిసెంబర్ 06.జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల పక్షమే ఉండాలి తప్ప పాలకుల పక్షం ఉండకూడదని, అలా ఉంటే ప్రమాదకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తమ సంఘం ముమ్మాటికి జర్నలిస్టుల పక్షమే అని, జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతుందని అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్తీ హరిబౌలిలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.

హెచ్ యు జె అధ్యక్షులు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా మారిందని, ఒకవైపు యాజమాన్యాలు,మరోవైపు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టు ఉందని అన్నారు. కోర్టు తీర్పుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, జీవో 239 సమీక్ష కోసం కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలతో పాటు అక్రెడిటేషన్లు,హెల్త్ కార్డులు తదితర సమస్యలపై త్వరలో పోరాటం చేస్తుందని మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు జరుగుతుందని,జర్నలిస్టులందరూ సభ్యులుగా చేరాలని ఆయన కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, కుల,మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఏకం కావాలని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని,

అన్ని జిల్లాల్లో వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి సమస్యలపై జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు చలువాది విజయానందరావు, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజశేఖర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు సర్వేశ్వర్ రావు, సదాశివం రమేష్, బుర్రగల్ల కాలెబ్, పెండ్యాల లక్ష్మణ్, వెంకటస్వామి, బ్రహ్మయ్య, రఫీ, ముత్యాలు, సూర్యం, సాదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం అజాగ్రత్తే ఆయువు తీసింది



కాసిపేట డిసెంబర్ 6 (వుదయం విలేకరి)కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి ముత్యం పల్లి మహారాజుల కాలనీ సమీపంలో బైక్ నీ అతివేగం అజాగ్రత్తగా నడపడం వల్ల బైక్ వెనకాల కూర్చున్న కుసుమ్ దేవి కింద పడడంతో తలకు బలంగా దెబ్బ తగిలి తీవ్ర రక్తస్రావం అయ్యి అక్కడికక్కడే మృతి చెందింది పోలీసుల కథనం ప్రకారం దేవాపూర్ కి చెందిన సురేందర్ సింగ్ భార్య కుసుమ్ దేవి 4 సంవత్సరాల కూతురు అనన్య పల్సర్ బైక్ TS19F 3078 లో శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మంచిర్యాల కు వెళుతుండగా మార్గమధ్యలో మహారాజుల కాలనీ ముత్యం పల్లి వద్ద నిందితుడు సురేంద్ర సింగ్ బైక్ నీ అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వలన బైక్ వెనకాల కూర్చున్న మృతురాలు కుసుమ్ దేవి బైక్ పై నుండి కిందపడి తలకు తీవ్ర గాయం అయ్యి తీవ్రమైన రక్తస్రావం కాగా వెంటనే కాసిపేట పీహెచ్ సి కి తరలించారు డాక్టర్లు పరీక్షించి చనిపోయినట్లు ధ్రువీకరించగా , తగు చర్య కొరకు సురేందర్ సింగ్ చెల్లెలు సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అజాగ్రత్త, అతివేగం లేదా ఇతర నిర్లక్ష్యపు ప్రవర్తన వినాశకరమైన మానవ వ్యయాలను కలిగిస్తాయి మరణించిన మహిళ యొక్క ఆత్మీయులకు తీరని శోకం దుఃఖాన్ని మిగిల్చింది. . ఆమె అకాల మరణం ఆమె కలలను, భవిష్యత్తును చిన్నాభిన్నం చేసింది. ఒక సాదాసీదా ప్రయాణం లోపాల కారణంగా ఎలా పీడకలగా మారిందనేది నిజంగా హృదయ విదారకమే. ఈ క్లిష్ట సమయంలో ఆమె కుటుంబానికి ఓదార్పును . ప్రాణనష్టానికి దారితీసిన ఈ నివారించదగిన తప్పిదానికి జవాబుదారీతనాన్ని పరిష్కరించడం ద్వారా న్యాయాన్ని నిర్ధారించాలి. దీర్ఘకాలంలో నిర్లక్ష్యం వల్ల జరిగే ఇలాంటి ప్రమాదాలను తగ్గించడానికి కూడా భద్రతా సంస్కరణలు అవసరం

## ఈనెల 19, 20 తేదీలలో సూర్యాపేట జిల్లా సైన్స్ ఫెయిర్ నిర్వహణ. .



కోదాడ టౌన్ డిసెంబర్ 6(వుదయం) కోదాడ పట్టణం లోని సి సి ఆర్ స్కూల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . జిల్లా సైన్స్( వైజ్ఞానిక ప్రదర్శన) ఫెయిర్ 2024–2025 నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సబ్జెక్టుల అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో సూర్యాపేట జిల్లా విద్యాధికారి కె.అశోక్ కుమార్, కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ , జిల్లా సైన్స్ అధికారి.దేవరాజు పాల్గొన్నారు. డిసెంబర్ 19,20 తేదీలలో కోదాడ సీసీ ఆర్ స్కూల్ కేంద్రంగా సూర్యాపేట జిల్లా సైన్స్ ఫేర్ నిర్వహించనున్నట్లు సూర్యాపేట జిల్లా విద్యాధికారి కె . అశోక్ కుమార్ తెలియజేశారు. మొత్తం 20 నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో, అంబేద్కర్ వర్ధంతి .



కోదాడ టౌన్ డిసెంబర్ 6(వుదయం) డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు పడిశాల రఘు అధ్యక్షతన కోదాడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఉన్న, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వారు అన్నారు. ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కు అలాగే ప్రజల పక్షాన పత్రికల్లో స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కును సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి గాంధీ, పూర్ణచంద్రరావు,గంధం వెంకట్, శ్రీకాంత్ నాగరాజు, గోపాలకృష్ణ, చీమ చంద్ర శేఖర్, సత్యరాజు, గోపి, సురేష్, బుచ్చిరాములు, నజీరులు, శ్రీహరి, నరేష్, సైదులు, రవి, శ్రీకాంత్, శివ, పవన్, వీరబాబు.. తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూ ఘన నివాళి

**అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన టీయూడబ్ల్యూజె (ఐజెయూ )**



కొత్తగూడ డిసెంబర్ 06(వుదయం ప్రతినిధి ):భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలోని కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన లితెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు)లి మండల అధ్యక్షులు ఎస్కే సల్మాన్ పాషా, మండల ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్, తాటి సుదర్శన్, ఉబ్బని శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు...

## టీఎన్జీవో సంఘం జగిత్యాల జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శు ల ఏకగ్రీవ ఎన్నిక



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6( వుదయం ):టీఎన్జీవో సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా మిర్యాల నాగేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆదేశానుసారం నాంపల్లి హైదరాబాదులో ని కేంద్ర సంఘం కార్యాలయంలో జగిత్యాల జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారి సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా శ్రీ మిర్యాల నాగేందర్ రెడ్డి గారిని కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా కోఆప్షన్ ద్వారా ఎన్నుకోవటం జరిగినది. జిల్లా సహ అధ్యక్షులు గా ఉన్న శ్రీ అమరేందర్ రెడ్డి గారిని జిల్లా కార్యదర్శి గా మరియు మెటుపల్లి యూనిట్ అధ్యక్షులు యం.డి.మహమూద్ గారిని జిల్లా సహధ్యక్షులు గా కోఆప్షన్ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని గారు మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం ఎప్పుడూ ఉద్యోగులకు అండగా ఉంటుందని జిల్లాలోని ఉద్యోగుల సమస్యలు తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షునిగా పనిచేసి తహసీల్దార్ గా పదోన్నతి పొందిన శ్రీ భోగ శశిధర్ గారిని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ జ్ఞాపికను అందించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు, రవిచంద్ర, రవీందర్, ఉమాపతి, రాజేందర్, రాములు, రాజేశం, మమత, శైలజ, సుగుణాకర్, మధుకర్, శ్రీనివాస్ స్వామి, కుమారస్వామి, సంపత్, భువనేశ్వర్, ప్రమోద్ కుమార్, వెంకట్ పవన్, సునీత్, హరిప్రసాద్, శ్రావణి, ఇంద్రజ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



మెదక్, ( 2024 డిసెంబర్ 06 వుదయం ప్రతినిధి : మెదక్ జిల్లా లో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు సమగ్ర శిక్షా ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ... గత 18 సంవత్సరాల నుంచి తాము విధులు నిర్వహిస్తున్నామన్నారు. గత సంవత్సరం క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. విద్యాశాఖలో 19300 మంది ఉద్యోగులు పాఠశాల, కాంప్లెక్స్, మండల, జిల్లా స్థాయిలలో 18 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నము మా యొక్క శ్రమకు తగిన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నాయి గత సంవత్సరం సెప్టెంబర్ 13/2023 న హనుమకొండలో మేము నిరసన తెలిపినటువంటి టెంటు వద్దకు అప్పటి పిసిసి చీఫ్ గా ఉన్నటువంటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నెల రోజులలో మీ సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అని వారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఎస్ ఎస్ ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో మూడు రోజులు 6, 7, 9 తేదీలలో నిరసన దీక్షలు తర్వాత నిరవధిక సమ్మెకు వెళ్లడానికి ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చారు. లేనిపక్షంలో డిసెంబర్ 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజు, కార్యదర్శి పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, కోశాధికారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి అర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం...

**: డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి ),డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ రాజీవ్ గృహకల్పలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం అందరికి దక్కాలని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన మహోన్నత వ్యక్తి అని, దళిత, బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతిగా భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్" గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబా శివారెడ్డి, దశరథ్, బిక్షపతి, ముత్యాలు, శివ, నాగ శ్రీనివాస్, వెంకటస్వామి, మహిళా నాయకులు స్వర్ణ కుమారి, సరస్వతి, మని, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి అర్ అంబేద్కర్ కు ఘన నివాళులు...



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6,(వుదయం ప్రతినిధి ),భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ( డబల్ బెడ్ రూమ్ బాచుపల్లి ) వాసులు బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు నలీమ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ నిర్మాత, దళిత, బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అని బాబా సాహెబ్ బాటలో మేము నడుస్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కిదాసరి రవీందర్, కే జాన్సీ, సాహిన్ శర్మ, గాంధీ, లాజరస్, డేవిడ్, రఫిక్, సర్దార్, శ్రీనివాస్, రఫిక్, హైమద్, దమయంతి, అశోక్ రెడ్డి, రాము, ప్రభాకర్, నీలకంఠం, డబుల్ బెడ్ రూమ్స్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన చెరుకు

దుబ్బాక, డిసెంబర్06(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం శ్రీశైలం అనే క్యాన్సర్ బాధితునికి రూ 5, 00, 000 ఎల్వోసి చెక్కును హైదరాబాద్ లో తన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్




## వడ్డీ రేట్లు యధాతథం.. రెపోరేటు 6.50 శాతం




ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమీక్ష నిర్వహించింది. కీలక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయని ఆర్?బీఐ, రెపోరేటు 6.50 శాతంగా కొనసాగిస్తున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. జ== – 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది.




## ట్రూజోన్ సోలార్ ప్రచారకర్తగా మహేష్‌బాబు

పునరుత్పాదక ఇంధన రంగంలో 10 ఏళ్లుగా వ్యాపారాలు కలిగిన సన్టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రయివేటు లిమిటెడ్ కొత్తగా ట్రూజోన్ సోలార్ బ్రాండ్‌ను ఆవిష్కరించింది. దీనికి హీరో మహేష్‌బాబును బ్రాండ్ అంబాసీడర్‌గా నియమించుకున్నట్లు సన్టెక్ ఎనర్జీ సిస్టమ్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ భవాని సురేష్ తెలిపారు. గురువారం ఈ కొత్త బ్రాండ్‌ను హైదరాబాద్‌లో ఐఆర్‌సిఎస్ తెలంగాణ ఛైర్మన్ అజరు మిశ్రాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవని సురేష్ మాట్లాడుతూ.. ట్రూజోన్ సోలార్ బ్రాండ్‌తో సోలార్ రంగంలో భారీగా విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం ఏడు రాష్ట్రాల్లో కార్యకలాపాలు కలిగి ఉన్నామన్నారు. మరిన్ని రాష్ట్రాలకు విస్తరించనున్నామని చెప్పారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో 36 డీలర్‌షిప్‌లను కలిగి ఉన్నామన్నారు. మూడు నెలల్లో తెలంగాణలో 60కి, ఆంధ్రప్రదేశ్‌లో 100 డీలర్‌షిప్‌లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రంగంలోని విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని లక్ష్యంగా చేసుకున్నామన్నారు. 2025 నాటికి దేశంలో అగ్రశ్రేణీ సోలార్ కంపెనీల్లో ఒక్కటిగా నిలువాలని నిర్దేశించుకున్నామన్నారు.

## వస్త్ర పరిశ్రమలకు గడ్డుకాలమే..!



కేంద్ర ప్రభుత్వ చర్యలు వస్త్ర పరిశ్రమను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోన్నాయి. రెడీమేడ్ గార్మెంట్స్‌పై పన్ను రేట్లను పెంచాలని ఇటీవల జిఎస్‌టికి సంబంధించిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జిఒఎం)లో కీలక ప్రతిపాదన చేశారు. అదే జరిగితే ముఖ్యంగా ఈ రంగంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్‌ఎంఇ) గడ్డుకాలాన్ని ఎదుర్కోవాల్సి రావొచ్చని ది క్లాతింగ్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఎఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. జిఒఎం నూతన ప్రతిపాదనల్లో రూ.1500 లోపు వస్త్రాలపై 5 శాతం జిఎస్‌టి అమల్లో ఉంటుంది. అయితే రూ.1500 నుంచి రూ.10000 వస్త్రాలపై 18 శాతం జిఎస్‌టి, రూ.10వేల పైబడిన దుస్తులపై 28 శాతం పన్నులను వసూలు చేయాలని ప్రతిపాదించింది. ఈ అధిక పన్ను రేట్ల విధానం తమ పరిశ్రమను దెబ్బతీయనుందని సిఎంఎఐ ఆందోళన వ్యక్తం చేసింది. అధిక ధరలు తయారీ, డిమాండ్‌ను దెబ్బతీయనున్నాయని తెలిపింది. పన్ను రేట్ల పెంపునతో సంఘటిత రిటైల్ రంగానికి ప్రమాదమేనని పేర్కొంది. ఈ మార్పు అక్రమ వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చనుందని హెచ్చరించింది. ”ఇప్పటికే టెక్స్‌టైల్ పరిశ్రమ ఒత్తిడిని ఎదుర్కొంటుంది. నూతన పన్ను ప్రతిపాదన ఒక లక్ష ఉద్యోగాలను కోల్పోయేలా చేయనుంది. స్పిన్నింగ్, నేత, వస్త్రాల తయారీ, ఎస్‌ఎంఇ సంస్థల ఆదాయాలు మరింత హరించనున్నాయి. దీంతో లాభదాయకతపై ప్రభావం పడనుంది. పన్నుల పెంపు ముఖ్యంగా జీవనోపాధికి ముప్పు కలిగించనుంది.” అని సిఎంఎఐ తన ప్రకటనలో పేర్కొంది. ”ఈ రంగం ప్రస్తుతం 20 లక్షల మంది నేత కార్మికులకు ఉపాధిని కల్పిస్తుంది. భారత సాంస్కృతిక వారసత్వంలో చేనేత రంగం పాత్ర కీలకంగా ఉంది. సంఘటిత రంగంలో 12 లక్షల మంది, సంబంధిత రంగంలో 20 లక్షల మంది పని చేస్తున్నారు. ఈ వర్గాల ఉపాధిపై ప్రతికూల ప్రభావం పడనుంది. పన్ను రేట్ల పెంపు అధిక ద్రవ్యోల్బణానికి దారి తీయనుంది. హెచ్చు ధరలతో వినియోగం మందగించడం ద్వారా.. వచ్చే పండగ సీజన్‌లో అమ్మకాలు పడిపోనున్నాయి. ఇది ఆర్థిక వ్యవస్థకూ మంచిది కాదు.” అని సిఎంఎఐ పేర్కొంది. ”జిఒఎం ప్రతిపాదిత జిఎస్‌టి రేట్ల సవరణలు మొత్తం దుస్తుల పరిశ్రమకు భారీ ముప్పును కలిగించనున్నాయి. ఈ రంగం ఇప్పటికే వినియోగదారుల డిమాండ్ తగ్గుదలను, లాభాల క్షీణత, వర్కింగ్ క్యాపిటల్ సమస్యల వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. రూ.1000 నుంచి రూ.1500 మధ్య కొనుగోళ్లు చేసే బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజలకు 5 శాతం పన్ను రేటు మద్దతుగా ఉంది.

ల హెచ్చు పన్ను రేట్లు మిగితా వర్గాల వినిమయాన్ని దెబ్బతీయనుంది. ఇది తమ రంగంలోని ఎంఎస్‌ఎంఇ మూతకు దారి తీయనుంది. ఉపాధి, ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోశిస్తున్న పరిశ్రమను అస్థిరపర్చనుంది. వస్త్ర పరిశ్రమపై ప్రస్తుతం అమలు చేస్తున్న ఒకే పన్ను రేటు 5 శాతం ఆచరణాత్మక పరిష్కారం.” అని సిఎంఎఐ ప్రెసిడెంట్ సంతోష్ కటారియా పేర్కొన్నారు.

పన్ను పెంపు ప్రతిపాదనలు, తదుపరి నిర్ణయాలపై పరిశ్రమ వర్గాలతో చర్చించాలని సిఎంఎఐ చీఫ్ మెంటర్ రాహుల్ మెహత కోరారు.

## మళ్లీ పెరిగిన పసిడి, వెండి రేట్లు



ఏడాది చివరి నెలకు వచ్చేశాం.. చివరి త్రైమాసికంలో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటూ అస్థిరంగా కొనసాగుతున్నాయి. ట్రంప్ అమెరిక అధ్యక్షుడిగా ఎంపిక అయ్యాక డాలర్ బలపడుతోంది. దీంతో దేశీయంగా బంగారం,వెండి ధరలు కొంత మేర దిగి వచ్చాయి. అయితే పెళ్ళిళ్ళ సీజన్ మొదలు కావడంతో నగలకు డిమాండ్ నెలకొంది. దీంతో తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్ళీ ఈ రోజు స్వల్పంగా పెరిగాయి. కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు దిగి వచ్చాయి. దీంతో పసిడి ప్రియులు నగల కొనుగోలుకి ఆసక్తిని చూపించారు. అయితే గత మూడు రోజులుగా దేశీయంగా తగ్గిన బంగారం, వెండి ధరలకు కళ్ళెం పడింది. ఈ రోజు పసిడి , వెండి ధరలు మళ్ళీ పెరిగాయి. పెట్టుబడుదరులతో పాటు సామాన్యులు కూడా కొనుగోళ్ళపై ఆసక్తిని చూపిస్తుండడంతో మళ్ళీ పసిడి ధరలకు రెక్కలు వచ్చాయి. అదే బాటలో వెండి కూడా పయనిస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు(డిసెంబర్ 6 వ తేదీ శుక్రవారం) తెలుగురాష్ట్రాల్లోని ప్రధాన నగరాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. గత కొన్ని రోజులు దేశీయంగా తగ్గిన గోల్డ్, సిల్వర్ ధరలకు ఈ రోజు బ్రేక్ పడింది. ఈ రోజు ఉదయం బులియన్ మార్కెట్‌లో బంగారం ధర మళ్లీ పెరిగింది. శుక్రవారం ఉదయం నాటికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 130 పెరిగింది. దీంతో ఈ రోజు రూ.77,900లకు చేరుకుంది. హైదరాబాద్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.77,900లుగా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,410లకు చేరుకుంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగారాలైన విజయవాడ, విశాఖ పట్నం, వరంగల్, పొద్దుటూరు వంటి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయి. దేశ రాజధాని హస్తినలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 71,560లుగా కొనసాగుతోంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 78, 050లకు చేరుకుంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410లుగా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,7900లకు చేరుకుంది.చెన్నై లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.7,1410 ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790లకు చేరుకుంది. బెంగళూరు 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,1410ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 7,790 0 లుగా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి ధర కూడా స్వల్పంగా నమోదు అయింది. వెండి ధర కిలోకు ఏకంగా రూ. 1200 పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో ఈ రోజు కిలో వెండి ధర మళ్ళీ రూ. 101,100 లకు చేరుకుంది. అయితే దేశ రాజధాని డిల్లీలో కిలో వెండి ధర రూ. 92,100లుగా కొనసాగుతోంది. అయితే బంగారం, వెండి ధరలు ఈ రోజు మళ్ళీ పుంజుకోవడానికి కారణం పెళ్ళిళ్ళ సీజన్.. స్థానిక నగల దుకాణంలో ఉన్న డిమాండ్ అని తెలుస్తోంది.




## యూపీఐ పేమెంట్లు చేస్తున్నారా..?

దేశంలో డిజిటల్ లావాదేవీలు విపరీతంగా పెరిగాయి. ప్రతి ఒక్కరూ ఈ నగదు రహిత విధానానికి అలవాటు పడ్డారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ)ను ఉపయోగించి స్మార్ట్ ఫోన్ ద్వారా డబ్బులను చాలా సులభంగా చెల్లించవచ్చు. రోడ్డు పక్కనే ఉండే చిన్న దుకాణాల నుంచి ఫైవ్ స్టార్ హోటళ్ల వరకూ యూపీఐ చెల్లింపులను అనుమతి ఉంది. యూపీఐ ద్వారా చిల్లర ఇబ్బందులు లేకుండా సురక్షితంగా డబ్బులను పంపుకోవచ్చు. అయితే ఇదే సమయంలో యూపీఐ లావాదేవీలలో మోసాలు కూడా పెరిగిపోయాయి. వాటి నుంచి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 2016లో యూపీఐ లావాదేవీలు మొదలయ్యాయి. ప్రారంభంలో నామమాత్రంగానే ఉన్నా, ఆ తర్వాత కాలంలో విపరీతంగా పెరిగాయి. కాల క్రమీణా పెరుగుతూ 2024-25 నాటికి 34.5 శాతానికి పెరిగి, 90.7 లక్షల నుంచి 1.22 లక్షల కోట్లకు చేరుకున్నాయి. యూపీఐ ద్వారా లావాదేవీలు చాలా సులభంగా చేసే వీలు ఉండడంతో ఎక్కువ మంది వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో 2024 మొదటి అర్ధభాగంలో రూ.485 కోట్ల విలువైన 6.32 లక్షల యూపీఐ చెల్లింపు మోసాల కేసులు నమోదయ్యాయి. దాని ముందు ఏడాది 13.42 లక్షల కేసులు వెలుగులోకి వచ్చాయి. పెరుగుతున్న మోసాలను అదుపు చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పలు రకాల భద్రతా చర్యలు చేపడుతోంది. అయినా వీటిని పూర్తిస్థాయిలో నియంత్రించాలంటే ప్రజలకు అవగాహన పెంచుకోవాలి.

డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకోవాలి. ముఖ్యంగా యూపీఐ విధానంలో డబ్బులను స్వీకరించడానికి మీరు ఎలాంటి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయనవసరం లేదు. యూపీఐ పిన్ కూడా నమోదు చేయకూడదు. డబ్బులు పంపించే వ్యక్తికి మీ ఫోన్ నంబర్ పంపిస్తే సరిపోతుంది.

# జాతీయం – అంతర్జాతీయం

### అంతా హిందీమయం చేయొద్దు!

## ప్రజలపై బలవంతంగా రుద్దొద్దు



న్యూఢిల్లీ: కేవలం హిందీ పదాలతోనే కొత్త బిల్లులు తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వం, హిందీని బలవంతంగా ప్రజలపై రుద్దుతోందని రాజ్యసభలో ప్రతిపక్షాలు గురువారం ఆందోళన వ్యక్తం చేశాయి. భారతీయ వాయుయాన్ విధేయక్, 2024 బిల్లును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రవేశపెట్టారు. 90ఏళ్ల నాటి విమానాల చట్టాన్ని రద్దు చేసి ఆ స్థానంలో ఈ బిల్లును తీసుకు వచ్చారు. వాణిజ్యం చేసుకోవడాన్ని మరింత సులభతరం చేయడం, పౌర విమానయాన రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు తీసుకోవడం ఈ బిల్లు ముఖ్యోద్దేశంగా వుంది. వెంటనే ఈ బిల్లు పేరును మార్చాలని డిఎంకె ఎంపి కనిమొళి కోరారు. హిందీ మాట్లాడని ప్రజలపై హిందీ బలవంతంగా రుద్దాలని చూడవద్దని అన్నారు. హిందీ, సంస్కృతంల్లో బిల్లులకు పేర్లు పెట్టవద్దని కేంద్రానికి సూచించారు. టిఎంసి ఎంపి సాగరిక ఘోష్ మాట్లాడుతూ ఇన్ని చట్టాలకు హిందీ పేర్లు ఎందుకు పెడుతున్నారు? ఇది హిందీని బలవంతంగా రుద్దడమే. వైవిధ్యత, సమాఖ్య సూత్రాలను గౌరవించడం కోసం ప్రజలు తీర్పు నిచ్చారని, కానీ ప్రభుత్వం మాత్రం చట్టాలను హిందీమయం చేయడానికి పాల్పడుతోందని విమర్శించారు.

బిల్లు పేరు విషయంలో పునరాలోచన చేయాలని వైఎస్ఆర్సిపి సభ్యుడు ఎస్.నిరంజన్‌రెడ్డి సూచించారు. బిల్లును ఇంగ్లీషులో తీసుకువస్తూ, శీర్షిక హిందీలో వుండరాదన్నారు. ఇది ఆర్టికల్ 348(1బి) కింద రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. దేశంలో 56శాతం జనాభాకు హిందీ మాతృభాష కాదని అన్నారు. వారి తరపున తాను మాట్లాడుతున్నానని చెప్పారు. సిపిఐ సభ్యులు పి.సంతోష్ కుమార్ కూడా బిల్లు టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమైన చర్య అని విమర్శించారు. బిల్లు సమగ్రంగా లేదని, బిల్లు శీర్షికను సవరించాలని డిమాండ్ చేశారు. బిజెపి సభ్యుడు ఘనశ్యామ తివారీ మాట్లాడుతూ ఈ బిల్లును తెలుగు వారైన మంత్రి ప్రవేశపెట్టిన బిల్లేనని చెప్పింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారమే ఈ చర్య తీసుకున్నామన్నారు. ఏ భాషలోనైనా పేరు వచ్చిందంటే ఆ భాషను రుద్దే ప్రయత్నం కాదన్నారు.

## కాలిఫోర్నియాలో భారీ భూకంపం

కాలిఫోర్నియా : అమెరికాలోని కాలిఫోర్నియా తీర ప్రాంతంలో అమెరికా కాలమానం ప్రకారం.. గురువారం ఉదయం 10.44 గంటలకు భారీ భూకంపం వచ్చింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై ఏడుగా నమోదైంది. ఫెర్న్‌డెల్ పట్టణంలో భూకంప కేంద్రం నమోదయినట్లు అమెరికా జియోగ్రఫికల్ సర్వే విభాగం వెల్లడించింది. భారీ భూకంపం రావడంతో అమెరికా సునామీ కేంద్రం ముందస్తు చర్యగా సునామీ హెచ్చరికలు జారీ చేసింది. భూకంప ప్రభావంతో పెట్రోలియా, స్కాటియా, కాబ్ తదితర ప్రాంతాల్లో శక్తిమంతమైన ప్రకంపనలు నమోదయ్యాయి. అయితే దీని ప్రభావంతో ఏర్పడిన ప్రాణ, ఆస్తి నష్టాల సమాచారం తెలియాల్సి ఉంది. ఉత్తర దిశలో వచ్చిన భూ ప్రకంపనలు దక్షిణ ప్రాంతంలోని శాన్‌ఫ్రాన్సిస్కో వరకు వచ్చాయంటే తీవ్రత అర్థం చేసుకోవచ్చు.

భూకంపం వల్ల భవనాల్లోని ప్రజలు ఆందోళనతో భయభ్రాంతులకు లోనయ్యారు. భూకంపం ఆగిన తర్వాత కూడా అనంతర ప్రకంపనలు వచ్చాయి.

## బంగ్లాదేశ్‌లో త్వరగా ఎన్నికలు నిర్వహించాలి



బంగ్లాదేశ్‌లో త్వరగా ఎన్నికలు నిర్వహించాలిందిగా పలు రాజకీయ పార్టీలు ముఖ్య సలహాదారు మహ్మద్ యూనస్‌ను కోరాయి. ముఖ్య సలహాదారుతో ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశమై తాజా పరిస్థితిపై చర్చించారు. దేశంపై జరుగుతున్న దురాక్రమణను ఏ రీతిన ఎదుర్కోవాలనే అంశంపై యూనస్ రాజకీయ పార్టీల నుండి సలహాలు, సూచనలు కోరారు. అగర్తలాలో బంగ్లాదేశ్ అసిస్టెంట్ హై కమిషన్ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన నేపథ్యంలో బంగ్లాదేశ్–భారత్ సంబంధాల తీరుతెన్నులను నిర్ణయించేందుకు అనుసరించే వ్యూహంపై రాజకీయ పార్టీల నుండి సూచనలు కోరేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశానికి అవామీ లీగ్, దాని మిత్రపక్షాలు హాజరు కాలేదు. ఎన్నికల తేదీని ప్రకటిస్తే ప్రజల్లో ఒక రకమైన ఉత్సాహం తలెత్తుతుందని, ఆ ఉత్సాహం దేశానికి ఉపకరిస్తుందని అందుకే ఈ సమావేశం ప్రధాన ఎజెండా కానప్పటికీ దీనిపై చర్చించామని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) స్థాయి సంఘం సభ్యుడు అమీర్ ఖుస్రూ చౌదరి తెలిపారు. యూనస్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంత విస్తృత స్థాయిలో రాజకీయ సమావేశం జరగడం ఇదే ప్రథమం. ఎన్నికలకు ముందుగా పరిస్థితులు ఒక కొలిక్కి వచ్చేందుకు రాజకీయ పార్టీలతో చర్చలు జరుపుతానని యూనస్ హామీ ఇచ్చారు. అయితే భవిష్యత్ ఎన్నికల్లో అవామీ లీగ్, దాని మిత్రపక్షాలను చేర్చుకుంటారో లేదో స్పష్టత రాలేదు.

## యూన్‌పై అభిశంసన



సియోల్ : దేశంలో సైనిక పాలన విధించేందుకు యత్నించి భంగపడిన అధ్యక్షుడు యూన్ సుక్ యేల్‌పై ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. దీనిపై చర్చ అనంతరం శనివారం ఓటింగ్ జరుగుతుంది. కొరియా రాజ్యాంగ నిబంధనల ప్రకారం అభిశంసన తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 72గంటల్లోగా దానిపై ఓటింగ్ జరగాలి. లేకుంటే ఆ తీర్మానం రద్దయినట్లు పరిగణిస్తారు. అప్పుడు మళ్లీ తీర్మానం తేవాల్సి వుంటుంది. పాలక కన్జర్వేటివ్ పీపుల్ పవర్ పార్టీ (పిపిపి) నేత హన్ డాంగ్ హూన్ మాత్రం ఈ అభిశంసన ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనివల్ల రాజకీయ అస్థిరత నెలకొంటుందని వాదిస్తున్నారు. దక్షిణ కొరియాలో ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ అధ్యక్షునిపై అభిశంసన తీర్మాన ప్రక్రియ చేపట్టారు. మరోవైపు అధ్యక్షుడు యూన్ సుక్ యేల్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఆయన రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అధ్యక్షుడు రాజీనామా చేయకుంటే దేశ వ్యాపిత సమ్మెకు వెళ్తామని కొరియన్ కార్మిక సంఘాల సమాఖ్య (కెసిటియు) హెచ్చరించింది. రాజకీయ పార్టీలు, పౌర సమాజం వరుసగా రెండో రోజు కూడా నిరసనలతో హోరెత్తించాయి.

## ఖాళీలు భర్తీ చేయండి

# రెండు వారాల్లో నివేదికలివ్వండి



న్యూఢిల్లీ : కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్రాల సమాచార కమిషన్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. గత నెల 11న అందజేసిన నివేదిక ప్రకారం కేంద్ర సమాచార కమిషన్‌లో ఎనిమిది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రస్తుతం కేవలం ముగ్గురు సమాచార కమిషనర్లు మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక అందజేయాలని అదనపు సొలిసిటర్ జనరల్ బ్రిజేందర్ ఛహార్‌ను న్యాయస్థానం ఆదేశించింది. కేంద్ర సమాచార కమిషన్, పలు రాష్ట్ర సమాచార కమిషనర్లలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై సమాచార హక్కు కార్యకర్త సహా పలువురు దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను పురస్కరించుకొని సుప్రీం బెంచ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. మహారాష్ట్రలో ఏడు, కర్నాటకలో ఎనిమిది, ఛత్తీస్‌గఢ్‌లో రెండు, బీహార్‌లో ఒకటి, పశ్చిమ బెంగాల్‌లో నాలుగు, ఒడిషాలో ఐదు, తమిళనాడు సమాచార కమిషన్‌లో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని న్యాయస్థానం గుర్తించింది. జార్ఖండ్, తెలంగాణ, త్రిపుర రాష్ట్రాల సమాచార కమిషన్లు గత కొన్ని సంవత్సరాలుగా ఉనికిలోనే లేవని, ఆయా రాష్ట్రాల్లో తాజా నియామకాలు జరగడం లేదని తెలిపింది. గత సంవత్సరం నవంబరులో జారీ చేసిన ఆదేశాల్లో కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించానని గుర్తు చేసింది. రాష్ట్రాలు కూడా రెండు వారాల్లో నివేదికలు అందజేయాలని, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కాలపరిమితిని వివరించాలని ఆదేశించింది. 'ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయాన్ని రాష్ట్రాలు కూడా తెలియజేయాల్సి ఉంటుంది. రెండు వారాల్లో దీనిపై నివేదికలు అందజేయాలి' అని న్యాయస్థానం పేర్కొంది. పిటిషనర్ల తరపు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సమాచారం అందజేయడంతో న్యాయస్థానం ఈ ఆదేశాలను వెలువరించింది.

తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. సమాచార కమిషన్లలో ఖాళీలను భర్తీ చేయకపోవడమంటే సమాచార హక్కు చట్టం ఉద్దేశాన్ని నీరుకార్చడమేనని సుప్రీంకోర్టు గతంలో వ్యాఖ్యానించింది.

## ఫ్రాన్స్ ప్రధానిపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం



పారిస్ : ప్రతిపాదిత బడ్జెట్‌పై తలెత్తిన వివాదాల నేపథ్యంలో ప్రధాని మైఖేల్ బార్నియర్‌ను పదవీచ్యుతుడిని చేసేందుకు మితవాద, వామపక్ష పార్లమెంట్ సభ్యులు బుధవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. తీర్మానం గెలుపొందడానికి 288 ఓట్లు అవసరం కాగా, 331 ఓట్లతో పార్లమెంట్ ఆ తీర్మానాన్ని ఆమోదించింది. 1962 తర్వాత ప్రధానిపై అవిశ్వాస తీర్మానం నెగ్గడం ఇదే మొదటిసారి. ఫ్రాన్స్ పార్లమెంట్‌లోని దిగువ సభ అయిన నేషనల్ అసెంబ్లీలో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లేదు. ప్రధానంగా మూడు కూటములు వున్నాయి. అవి అధ్యక్షుడు మాక్రాన్‌కు చెందిన మధ్యేమార్గ పక్షాలు, వామపక్ష భావజాలంతో కూడిన న్యూ పాపులర్ ఫ్రంట్, మితవాద నేషనల్ ర్యాలీ.

ప్రజల అవసరాలను తీర్చకుండా పొదుపు చర్యల పేరుతో రుద్దుతున్నారని వారు విమర్శిస్తున్నారు. బార్నియర్‌ను సెప్టెంబరులోనే మాక్రాన్ ప్రధానిగా నియమించారు.

## వాయనాడ్ బాధితుల పట్ల

# కేంద్రం సవతి తల్లి ప్రేమ!



తిరువనంతపురం: వాయనాడ్ బాధితుల పునరావాసానికి తగినంత కేంద్ర సాయాన్ని అందచేయాలని పదే పదే అభ్యర్థిస్తున్నా కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి వైఖరి ప్రదర్శించడంపై కేరళ ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. తిరువనంతపురంలోని రాజ్‌భవన్ వద్ద, వివిధ జిల్లాల ప్రధాన కార్యాలయాల వద్ద వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ఆధ్వర్యంలో నిరసనలు జరిగాయి. రాజ్‌భవన్ వద్ద జరిగిన ఆందోళనలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, మహిళలతో సహా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ నిరసన తెలియచేశారు.

కలపట్టాలో కూడా బాధితులు తమ నిరసనను తెలియచేశారు. కొండచరియలు కూలి పెను విషాదం సంభవించిన నేపథ్యంలో కేంద్రం సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పదే పదే కోరుతునే వుంది. పైగా, ఆనాటి సహాయక చర్యల్లో పాలు పంచుకున్న విమానాలకు అయిన బిల్లు రూ.153,47కోట్లను ఎస్‌డిఆర్‌ఎఫ్ నుండి కేంద్ర ప్రభుత్వం లాక్కుంది.

కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన ఈ తీరు పట్ల కూడా ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్‌భవన్ మార్చ్‌ను ప్రారంభిస్తూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.గోవిందన్ ప్రసంగించారు. రాజ్యాంగపరమైన బాధ్యతలను నిర్వర్తించాల్సిందిగా పదే పదే కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. దేశంలోనే ఇటువంటి కొండచరియలు విరిగిపడిన విపత్తుల్లో ఇది చాలా పెద్దదని, ఇప్పటికే ఈ విషాదం చోటు చేసుకుని నాలుగు నెలలు గడిచిపోయాయని, అయినా బాధితులకు ఆర్థిక సాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధంగా లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత తీవ్ర స్థాయిలో విధ్వంసం చోటు చేసుకుంటే ఏవో కొన్ని వార్డులు కొట్టుకుపోయాయంటూ ఈ విపత్తునే అపహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ విషాదం నుండి బతికి బయటపడిన 2వేల కుటుంబాలకు పునరావాసం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందన్నారు. వారికి మెరుగైన భవితవ్యం కల్పించేలా సమగ్ర పునరావాస ప్రణాళిక రూపొందుతోందన్నారు. ఇందుకోసం రూ.2వేల కోట్లు సాయం అందించాలని రాష్ట్రం కోరుతోందని, ఇందుకు సంబంధించి సవివరంగా మెమోరాండం కూడా అందచేశామని చెప్పారు.

## నమీబియా తొలి మహిళా అధ్యక్షురాలిగా నదైత్వా



విండ్‌హక్ : నమీబియాకు తొలిసారిగా ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. గత వారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలిగా వున్న నెతుంబో నంది నదైత్వా విజయం సాధించారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో ఆమె తొలిసారిగా అధ్యక్ష పీఠం అధిష్టించబోతున్న మహిళ కానున్నారు. సాంకేతిక లోపాలు, ఇతర ఇబ్బందుల వల్ల పోలింగ్‌కు తీవ్ర అంతరాయమేర్పడింది. దీంతో పోలింగ్ వ్యవధిని మూడు రోజులకు పెంచారు. నంది నదైత్వాకు 57శాతం ఓట్లు రాగా, ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థికి 25.5శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. సౌత్ వెస్ట్ ఆఫ్రికన్ పీపుల్స్ ఆర్గనైజేషన్ పార్లమెంట్‌లో మెజారిటీని నిలబెట్టుకుంది. స్వల్ప మెజారిటీనే అయినా 34ఏళ్ళుగా కొనసాగిస్తున్న అధికారాన్ని పదిలపరుచుకుంది. 1990లో దక్షిణాఫ్రికా నుండి నమీబియా స్వాతంత్ర్యం పొందింది. ఎన్నికల ఫలితాలపై నంది నద్వైతా మాట్లాడుతూ, శాంతి, సుస్థిరతలు, యువత ఉపాధికోసం ప్రజలు ఈ ఓటు వేశారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఏం చెప్పామో అవి అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ద్వైవార్షిక ప్రవేశాలకు స్పందన నామమాత్రమే

న్యూఢిల్లీ : ఉన్నత విద్యాసంస్థల్లో ద్వైవార్షిక ప్రవేశాలకు సంబంధించి యూజీసీ ప్రవేశపెట్టిన పథకానికి స్పందన నామమాత్రంగానే ఉంటోంది. దేశంలో మొత్తం 48 సెంట్రల్ యూనివర్సిటీలు ఉండగా వాటిలో కేవలం ఆరు మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. సాంకేతిక–యేతర కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలు, కళాశాలలు ఏడాదికి రెండుసార్లు.. తొలుత జూలై–ఆగస్ట్, పిదప జనవరి–ఫిబ్రవరిలో విద్యార్థులను చేర్చుకునేందుకు అనుమతించే ప్రతిపాదనకు యూజీసీ మేలో ఆమోదం తెలిపింది. ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేటును (జిఇఆర్) పెంచడానికి ఈ పథకాన్ని ఉద్దేశించారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లోని అనేక విశ్వవిద్యాలయాలు సంవత్సరానికి రెండుసార్లు విద్యార్థులను చేర్చుకుంటున్నాయి. ద్వైవార్షిక ప్రవేశాలు ప్రారంభించడానికి ముందు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, బోధనా సిబ్బందిని దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికలు రూపొందించుకోవాలని ఉన్నత విద్యాసంస్థలకు యూజీసీ సూచించింది. కాగా ద్వైవార్షిక ప్రవేశాల పథకాన్ని ఎన్ని కేంద్రీయ యూనివర్సిటీలు, విద్యా సంస్థలు అమలు చేస్తున్నాయని ఎండీఎంకే సభ్యుడు వైగో బుధవారం రాజ్యసభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై విద్యా శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ స్పందిస్తూ సంవత్సరానికి రెండుసార్లు విద్యార్థులను చేర్చుకునే విషయంలో నిర్ణయం తీసుకోవాల్సింది ఉన్నత విద్యా సంస్థలేనని తెలిపారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మన్మోహన్

న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న మన్మోహన్ గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆయనతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు ఇతర సిట్టింగ్ జడ్జీల సమక్షంలో సుప్రీంకోర్టులో ఈ వేడుక జరిగింది. జస్టిస్ మన్మోహన్ ప్రమాణస్వీకారంతో.. సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 33కి చేరింది. 1962 , డిసెంబర్ 17 జన్మించిన జస్టిస్ మన్మోహన్ 1987లో ఢిల్లీ క్యాంపస్ లా సెంటర్ నుంచి ఎల్‌ఎల్‌బీ పూర్తి చేశారు. అదే ఏడాది సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తూ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. 2003లో సీనియర్ న్యాయవాదిగా నియమితులైన ఆయన 2008లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2009లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2023లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా, 2024లో ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. నవంబర్ 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ మన్మోహన్‌ను అత్యున్నత న్యాయస్థానానికి సిఫారసు చేసిన సంగతి తెలిసిందే.

డిసెంబర్ 3న కేంద్రం ఆ సిఫారసును ఆమోదించింది.

## మైనారిటీల రక్షణలో విఫలమైన యూనస్ ప్రభుత్వం

హిందువులు సహా మైనారిటీల రక్షణలో యూనస్ ప్రభుత్వం విఫలమైందని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఆమె బంగ్లాదేశ్ నుండి పారిపోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మొదటిసారి వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. 1975లో తమ తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్‌ను హత్య చేసినట్లే తనను మరియు తన సోదరి షేక్ రెహానాను హత్య చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యూనస్‌ది అధికార వ్యామోహం అని, బంగ్లాదేశ్‌లోని ప్రార్థనా స్థలాలపై దాడి జరుగుతోందని, ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోవడంలో తాత్కాలిక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తాను బంగ్లాదేశ్ ప్రధానిగా చివరి రోజు అధికారిక నివాసంలో ఉండగా పెద్దసంఖ్యలో నిరసనకారులు చుట్టుముట్టారు.

# చక్కని ఆరోగ్యం



## అతిగా అరటిపండ్లు తింటున్నారా?

అరటిపండ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ అతిగా తినడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు, మలబద్ధకంతో బాధపడేవారు అరటిపండును మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు ఏ ఆహారం తీసుకున్నా మితంగా తినడం మంచిది. అదే విధంగా శరీరం ఆరోగ్యంగా ఉండేందుకు అరటిపండును కొంత మొత్తంలో తీసుకోవడం బెటర్. అలా కాకుండా కొందరు అరటిపండ్లను అదే పనిగా తింటూ ఉంటారు. అలా తినడం వల్ల కలిగే సమస్యలు ఏంటో తెలుసుకుందాం పదండి.

అరటిపండు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైన పండు అయినప్పటికీ, రోజుకు 2 నుండి 3 అరటిపండ్లకు మించి తినడం మంచిది కాదు. అరటిపండ్లలో విటమిన్ బి6, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరానికి కావలసిన శక్తిని త్వరగా అందిస్తుంది. అరటిపండులోని పీచు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీన్ని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ఫైబర్ కంటెంట్ పెరుగుతుంది. దాంతో బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అరటిపండులోని చక్కెర పొట్ట కొవ్వును కూడా పెంచుతుంది. అరటిపండ్లలో అవసరమైన మొత్తంలో స్టార్చ్ ఉంటుంది. దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య పెరుగుతుంది. అలాగే, అరటిపండ్లలో అధికంగా ఉండే టానిక్ యాసిడ్ జీర్ణక్రియ సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, మలబద్ధకం సమస్య ఉన్నవారు రోజుకు 2 అరటిపండ్లకు మించి తినకూడదు. అరటిపండులో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ప్రతిరోజూ ఎక్కువ అరటిపండ్లు తిన్నప్పటికీ ఈ చక్కెర కంటెంట్ రక్తంలో చక్కెరను పెంచుతుంది. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు ప్రతిరోజూ అరటిపండు తినడం మంచిది కాదు.

## ఇది పండుకాదు.. అమృతం..!



ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన ఆర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్ అని అంటున్నారు. నోని పండు..దీని గురించి చాలా మందికి పెద్దగా తెలియదు. ఈ పండు చూడటానికి బంగాళాదుంప ఆకారంలో, పసుపు, లేత ఆకుపచ్చ రంగులో ఉంటుంది. దీనిని తొగరు పండు అని కూడా పిలుస్తారు. దీని లోపల చిన్నచిన్న గింజలు ఉంటాయి. దీని ఔషధ గుణాలు, పోషక విలువలు మాత్రం లెక్కలెనన్నీ ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఈ పండులో విటమిన్ సి, బయోటిన్, ఫోలేట్, విటమిన్ ఇ, మొక్కల ఆధారిత ఫ్లేవనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన ఆర్గానిక్ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. నోని పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది ఫైటో న్యూట్రియెంట్ల స్టోర్ హౌస్ అని అంటున్నారు. ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి శరీరంలోని వివిధ జీవరసాయన ప్రతిచర్యలకు ఆహారాన్ని శక్తిగా మార్చడం ద్వారా సరైన జీవక్రియను సంరక్షించడంలో సహాయపడతాయి. నోని పండు ఎముకల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, గౌట్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల్లో కీళ్ల నొప్పులను తగ్గించడానికి నోని ఫ్రూట్ జ్యూస్ అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ ఒకటి నుంచి రెండు గ్లాసుల నోని జ్యూస్ తాగటం వల్ల మంచి బెనిఫిట్స్ ఉన్నాయంటున్నారు నిపుణులు. దీనిలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. వాపును తగ్గించి నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

## బొప్పాయి మంచిదే.. కానీ ?



బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను నిరోధిస్తాయి. బొప్పాయి జీర్ణ సంబంధిత వ్యాధులకు దివ్యౌషధం అని చెబుతున్నప్పటికీ.. ఈ పండు అందరికీ మంచిది కాదంటున్నారు వైద్య నిపుణులు. బొప్పాయిలో ఎన్నో పోషకాలున్నాయి.. బొప్పాయిలో ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు అధిక స్థాయిలో ఉంటాయి . యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను నిరోధిస్తాయి. అందుకే.. బొప్పాయి పండును ఇష్టపడని వారంటూ ఉండరు.. ఆరోగ్య నిపుణులు కూడా బొప్పాయిని రెగ్యులర్‌గా తినాలని సిఫార్సు చేస్తారు. బొప్పాయి జీర్ణ సంబంధిత వ్యాధులకు దివ్యౌషధం.. మలబద్దకం, జీర్ణ సమస్యలతో బాధపడుతుంటే బొప్పాయిని తీసుకోవడం చాలామంచిది. అయితే, బొప్పాయిని అధికంగా తీసుకుంటే, అది ప్రయోజనాలకు బదులుగా హాని కలిగిస్తుంది.. అదే సమయంలో, కొన్ని రకాల వ్యక్తులు లేదా వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు ఈ పండుకు దూరంగా ఉండాలి. బొప్పాయిలో ఫైబర్, విటమిన్ సి వంటి గొప్ప పోషకాలు ఉన్నప్పటికీ, ఈ పండు చాలా మందికి హానికరం.. ఎలాంటి వారు బొప్పాయి పండుకు దూరంగా ఉండాలో తెలుసుకోండి. కిడ్నీ స్టోన్ రోగులు: బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ పోషకం కాల్షియంతో కలిస్తే సమస్యలు వస్తాయి. కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు ఈ పండును తినకూడదు. ఈ రకమైన ఔషధం తీసుకునే వ్యక్తులు: మీరు బ్లడ్ థినర్ ఔషధం తీసుకుంటుంటే, పులియబెట్టిన బొప్పాయి మీకు హానికరం అని నిరూపించవచ్చు. గుండె జబ్బులతో బాధపడేవారు తరచూ ఈ మందు తీసుకుంటే రక్తప్రసరణలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. అటువంటి రోగులు బొప్పాయిని తింటే, గాయం కారణంగా రక్తస్రావం సులభంగా ప్రారంభమవుతుంది. ఆస్తమా రోగులు: మీరు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే పాపాయి నుంచి దూరంగా ఉండండి. ఈ పండులో ఉండే ఎంజైమ్ ఆస్తమా రోగులకు హానికరం. గర్భిణీ స్త్రీలు: చాలా మంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు బొప్పాయిని అస్సలు తినకూడదు, ఎందుకంటే ఇది వారికి హానికరం. అలెర్జీలతో బాధపడుతున్న వ్యక్తులు: మీరు అలర్జీ వంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, బొప్పాయిని అస్సలు తినకండి. ఎందుకంటే అందులో ఉండే పాపైన్ మూలకం సమస్యను పెంచుతుంది. మీకు చర్మంలో దురద లేదా మంట రావొచ్చు..

## మానసిక ఆరోగ్యం కోసం యోగా



శరీరం, మనస్సు ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం బిజీ లైఫ్‌లో శరీరక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి, దీని కోసం రోజు వారీ దినచర్యలో సూర్య నమస్కారాన్ని చేర్చుకోవచ్చు. ఇలా చేయడం వల్ల శరీరంతో పాటు మనస్సుకు కూడా శాంతి లభిస్తుంది. రోజంతా శక్తితో పని చేయగలుగుతారు. శరీరం ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన, ఫిట్ బాడీ కోసం ఎక్కువ మంది యోగా, వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ప్రస్తుతం బిజీ లైఫ్‌లో తమ కోసమే తమకు సమయాన్ని కేటాయించుకునే సమయం ఉండడం లేదు. అలాంటి పరిస్థితుల్లో గంటల కొద్దీ వర్కవుట్ చేయడానికి యోగా చేయడానికి సమయం ఉండడం లేదు. మీకు కూడా సమయం తక్కువగా ఉంటే ప్రతిరోజూ ఒక్క సూర్య నమస్కారం చేయడం ద్వారా మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోవచ్చు. సూర్య నమస్కారం చేయడానికి కొంత సమయం పట్టినా

.. సూర్య నమస్కారం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. సూర్య నమస్కారం చేయడం చాలా సులభం. సూర్య నమస్కారం చేయడం వల్ల శరీరంపై చాలా ప్రభావం చూపుతుంది. సూర్యుడు ప్రాణశక్తి, శక్తికి మూలం అని అందరికీ తెలుసు. అందువల్ల సూర్య నమస్కారం చేయడం వల్ల శరీరంతో పాటు మనస్సు కూడా చాలా ప్రయోజనాలను పొందుతుంది. ఇప్పుడు ఈ ఆసనం చేయడం వల్ల కలిగే ఇతర ప్రయోజనాలు ఏమిటి? ఎలా చేస్తారు? ఈ రోజు తెలుసుకుందాం. 2022 సంవత్సరంలో నిర్వహించిన ఒక పరిశోధనలో ప్రతిరోజూ ఉదయం సూర్య నమస్కారం చేయడం వల్ల స్టామినా పెరుగుతుందని కనుగొనబడింది.

అలాగే ఉదయం సూర్య నమస్కారం చేస్తున్నప్పుడు శ్వాస పీల్చడం, వదలడం వల్ల శ్వాస తీసుకునే సామర్థ్యం పెరుగుతుంది. ఈ ఆసనం చేస్తున్నప్పుడు వెన్నెముకకు చాలా ప్రయోజనం కలిగించే భంగిమను ఎంచుకోవాలి. ఈ ఆసనం భుజాలు వంగి ఉన్నవారు చేయడం వలన వారు నిటారుగా ఉంచడంలో సహాయపడుతుంది.

## గ్రీన్ టీ ఆరోగ్యానికే కాదు



గ్రీన్ టీ ఆరోగ్యానికి మేలు చేస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉండడంతో పాటు మరెన్నో లాభాలు ఉన్నాయి. అయితే ఆరోగ్యానికి కాదు, అందానికి కూడా గ్రీన్ టీ ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఇటీవల గ్రీన్ టీ తీసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఆరోగ్యంపై పెరిగిన అవగాహన నేపథ్యంలో చాలా మంది రెగ్యులర్ టీకి బదులుగా గ్రీన్ టీని తీసుకుంటున్నారు. గ్రీన్‌టీలోని యాంటీయాక్సిడెంట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే గ్రీన్ టీ తాగిన తర్వాత ఆ బ్యాగ్‌లను పడేస్తుంటాం. కానీ వాటిని సద్వినియోగం చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీ బ్యాగులు అందానికి ఎలా ఉపయోగపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం. గ్రీన్ టీ ఫేస్ ప్యాకతో చర్మానికి సహజమైన కాంతిని అందిస్తాయి. ముల్తానీ మట్టి, పసుపు, బియ్యప్పిండి, అరటిపండుతో గ్రీన్ టీని ఉపయోగించడం వల్ల డెడ్ స్కిన్ తొలగిపోతుంది. మొటిమలను తగ్గించడంలో, చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో ఉపయోగపడుతుంది. ముల్తానీ మట్టి, గ్రీన్ టీ కలిపి ముఖానికి అప్లై చేసుకోవడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ముల్తానీ మట్టిలో హైడ్రేటింగ్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉండేలా చేసుకోవాలి. అలాగే డెడ్ స్కిన్, ఎక్సెస్ ఆయిల్‌ను తొలగిస్తాయి. బియ్యం పిండిలో గ్రీన్ టీ కలుపుకొని ఫేస్‌కు అప్లై చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఇందుకోసం 2 టీస్పూన్ల బియ్యం పిండిలో 1 టీస్పూన్ నిమ్మరసం, గ్రీన్ టీ కలపాలి. ఇప్పుడు ఈ ఫేస్ ప్యాక్‌ని ముఖానికి అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేసుకోండి. ఇలా చేయడం వల్ల డెడ్ స్కిన్ తొలగిపోయి ముఖం నిగారిస్తుంది. గ్రీన్ టీలో పసుపు కలుపుకుని తీసుకోవడం వల్ల ముఖంపై మురికి తొలగిపోతుంది. ఇలా తయారు చేసుకున్న ప్యాక్‌తో ముఖానికి అప్లై చేసుకోవాలి. వారానికి రెండు సార్లు పసుపు, గ్రీన్ టీ ఫేస్ ప్యాక్ ముఖానికి అప్లై చేసుకుంటే చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. అరటిపండులో గ్రీన్ టీ కలిపి తీసుకుంటే చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. ముఖ్యంగా చలికాలం చర్మం పొడిబారకుండా ఉండేందుకు అరటిపండులో గ్రీన్ టీ కలిపి ముఖానికి అప్లై చేసుకోవాలి. ఇది చర్మాన్ని తేమగా మారుస్తుంది. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా చర్మాన్ని మెరుగుపరుస్తాయి.



## వేప ఆకును చులకనగా చూడొద్దు..!

వేప చెట్టులోని ప్రతి భాగం మనకు ఎంతో ఉపయోగపడుతుంది. వేపలో ఉండే ఔషధ గుణాలు అన్నీ ఇన్నీ కావు. వేప ఆకుల్లో ఇమ్యునిటీ పెంచే గుణాలు ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వేప చెట్టు ఉన్న పరిసరల్లోని గాలి ద్వారా మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుంది. వేప కాయలు, ఆకులు, పువ్వు, బెరడుతో ఎన్నో దీర్ఘకాలిక వ్యాధుల్ని నయం చేసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో వేపాకులు నమిలి తినడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు వృద్ధి చెందుతుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది.

శరీరంలో క్యాలరీలు కూడా కరుగుతాయి. ఇలా బరువు తగ్గొచ్చు అంటున్నారు నిపుణులు. ఇలా వేపాకులను నమిలి తినడం వల్ల శరీరంలో ఇమ్యూనిటీ వ్యవస్థ బల పడుతుంది. సీజనల్ వ్యాధులు ఎటాక్ రక్షిస్తుంది. వేప ఆకులతో తయారు చేసిన కషాయం దగ్గు, గొంతునొప్పి నివారిణిగా పనిచేస్తుంది. జలుబు వలనే దగ్గు వస్తుంది. కప్పు వేపాకులను నీటిలో మరిగించుకుని ఆ నీటిలో కొద్దిగా పసుపు, ఉప్పు, జీలకర్ర, ధనియాల పొడి, శొంఠి వేసి బాగా మరిగించుకోవాలి. ఆ తరువాత ఆ నీటిని వడగట్టి అందులో కొద్దిగా తేనె లేదా చక్కెర కలిపి ప్రతిరోజూ మూడుపూటలా సేవిస్తే జలుబు వెంటనే తగ్గుతుంది. ఇక తలనొప్పి వచ్చిదంటే చాలు.. తల భారంగా ఉంటుంది. ఏ పని చేయాలన్న విసుగుగా ఉంటుంది. చాలామందికి కళ్లు తిరుగుతాయి. అలాంటప్పుడు కొన్ని వేపాకులను మెత్తగా నూరుకుని ఆ మిశ్రమాన్ని నుదిటిపై రాసుకోవాలి. గంట పాటు అలానే ఉంచుకుని ఆ తరువాత శుభ్రం చేసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. అలాకాకుంటే వేపాకులతో కషాయం తయారుచేసి తీసుకోవచ్చు. ఇంట్లో దోమలు ఎక్కువగా ఉన్నప్పుడు వేప ఆకుతో వాటిని తరిమికొట్టొచ్చు. ఇందుకోసం కొన్ని వేపాకులను నీళ్లల్లో మరిగించి ఆ నీటిని ఇంట్లో చల్లుకోవాలి. ఇలా చేస్తే దోమలు రావు. అలానే దోమలు కుట్టినప్పుడు చర్మం కందినట్లుగా మారుతుంది. అలాంటప్పుడు వేపాకులను నీటిలో మరిగించి ఆ నీటిలో కొద్దిగా పసుపు కలిపి స్నానం చేస్తే మంచి ఉపశమనం లభిస్తుంది. వేప ఆకుల్ని రాత్రి పూట నీళ్లలో వేసి, ఉదయం ఆ నీళ్లను తాగితే జీర్ణక్రియ సరిగ్గా జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వేప ఆకుల్ని ఎండలో ఆరబెట్టుకుని వాటి పొడిని, తేనెతో కలిపి ముఖానికి ఫేస్‌ప్యాక్‌లాగా అప్లై చేసుకుంటే ముఖచర్మం కాంతివంతంగా మారుతుంది. దీని వల్ల ముఖంమీద ఉన్న మొటిమలు, మచ్చలు మాయమౌతాయి.

# సినిమా



## మీకు సుపరిచితుడు..
# మీలో ఒకడు వచ్చే టైం ఫిక్స్..
## రామ్ రాపో 22 అప్‌డేట్

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటిస్తోన్న తాజా చిత్రం రాపో 22 మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఇటీవలే పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంఛ్ అయింది. ప్రతీ రోజు ఏదో ఒక వార్తను షేర్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తుంది రామ్ టీం. మీకు సుపరిచితుడు.. మీలో ఒకడిని డిసెంబర్ 6న 10:08 గంటలకు పరిచయం చేయబోతున్నట్టు ప్రకటించారు. రామ్ సైకిల్‌పై వెళ్తున్న లుక్‌ను చూపించి చూపించనట్టుగా షేర్ చేశారు. మొత్తానికి రామ్ ఈ సారి ఏదో గట్టిగానే ప్లాన్ చేశారని కొత్త అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంతో కోలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ల ద్వయం వివేక్–మెర్విన్‌తోపాటు మేరిక్రిస్మస్, మలైకొట్టై వాలిబన్‌తోపాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఎన్నో సక్సెస్ ఫుల్ చిత్రాలకు పనిచేసిన సినిమాటోగ్రఫర్ మధు నీలకందన్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. మరోవైపు నేషనల్ అవార్డు విన్నింగ్ టెక్నీషియన్ (ఎడిటర్) అక్కినేని శ్రీకర్ ప్రసాద్ పనిచేస్తుండటంలో అంచనాలు పెరిగిపోతున్నాయి.

## ఓటీటీలోకి అలియా భట్ 'జిగ్రా'..

బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా' ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రోడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ – సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్ని తానై పెంచుతుంది. అయితే ఒక బిజినెస్ పని మీద హన్షదావో అనే దీవికి వెళతాడు అంకుర్. ఈ క్రమంలోనే అతడి చేయని తప్పుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటాడు. అయితే డ్రగ్స్ వాడినందుకు కోర్టు అంకుర్‌కు మరణశిక్ష విధిస్తుంది. ఈ విషయం సత్యభామకి తెలియడంతో తన తమ్ముడిని కాపాడుకునేందుకు హాన్షదావోకి వెళుతుంది. అయితే సత్య అక్కిడికి వెళ్లాక ఆమెకు ఎదురైన పరిస్థితులేంటి? తన తమ్ముడిని మరణశిక్ష నుంచి తప్పింది బయటకు తీసుకువచ్చిందా.. అసలు అంకుర్ డ్రగ్స్ కేసులో ఎలా ఇరుక్కున్నాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## రష్మిక మందన్నా
# ది గర్ల్‌ఫ్రెండ్‌కు స్టార్ హీరో వాయిస్ ఓవర్..!

పుష్ప సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా చేతినిండా ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ది గర్ల్‌ఫ్రెండ్ రష్మిక లీడ్ రోల్‌లో వస్తోన్న ఈ చిత్రానికి టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా కాలానికి ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. ఈ మూవీ టీజర్‌కు స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ ఇచ్చినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. సిల్వర్ స్క్రీన్‌పై సూపర్ కాంబోగా నిలిచిన రష్మికమందన్నా–విజయ్ దేవరకొండ ప్రేమలో మునిగి తేలుతున్నట్టు ఇప్పటికే ఇండస్ట్రీ సర్కిల్‌లో న్యూ హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. గర్ల్‌ఫ్రెండ్‌కు సపోర్ట్ ఇస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీలో చికాగో బ్యూటీ అనూ ఇమ్మాన్యుయేల్ కీ రోల్‌లో కనిపించనుంది. ఈ మూవీని అల్లు అరవింద్ సమర్పణలో మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని తెరకెక్కిస్తున్నారు. కన్నడ యాక్టర్ దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి పాపులర్ మలయాళ మ్యూజిక్ డైరెక్టర్ హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.



## బర్త్ డే స్పెషల్.. డీజే టిల్లు భామ
## టైసన్ నాయుడు లుక్ వైరల్

టాలీవుడ్ యువ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ చిత్రాల్లో ఒకటి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న టైసన్ నాయుడు భీమ్లానాయక్ ఫేం సాగర్ కే చంద్ర దర్శకత్వం వహిస్తున్నాడు. డీజే టిల్లు భామ నేహా శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా బర్త్ డే సందర్భంగా విషెస్ తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు మేకర్స్. సూపర్ కూల్ గ్లామరస్ లుక్‌లో మెరిసిపోతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 14 రీల్స్ బ్యానర్‌పై రామ్ ఆచంట–గోపి ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టైసన్ నాయుడు టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. యాక్షన్ ప్యాక్‌డ్ గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.
ఈ చిత్రంలో బెల్లంకొండ డీఎస్పీగా కనిపించబోతున్నట్టు గ్లింప్స్ హింట్ ఇచ్చేసింది. బెల్లంకొండ పోలీసాఫీసర్‌గా నటించిన రాక్షసుడు సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి హిట్‌గా నిలిచింది. ఇప్పుడు మరోసారి ఖాకీ చొక్కా వేసుకోబోతుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.



# ప్రజలకు చట్టాలంటే భయం లేదు

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ ప్రజల నిర్లక్ష్యం వల్ల బాధితుల సంఖ్య ఏటికేడు పెరుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలంటే ప్రజలకు భయం లేకుండా పోయిందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల నిత్యం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తానూ రోడ్డు ప్రమాద బాధితుడినే అని తెలిపారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత ప్రయత్నం చేసినా ఏడాది కాలంలో 1.68లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని.. ఇందులో 60శాతం మంది యువకులేనన్నారు. కేంద్రమంత్రి లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రోడ్డు ప్రమాదాలు, ప్రాజెక్టుల్లో నిర్లక్ష్యం, టోల్ సెంటర్ల సంఖ్య వరకు పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ ఎంపీ హనుమాన్ బెనివాల్ లోక్‌సభలో ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్‌వే లోపాలను ఎత్తి చెప్పారు. ఇప్పటి వరకు 150 మంది మృతి చెందారని.. దౌసాలోనే 50 మందిపైగా మరణించారని నాగౌర్ ఎంపీ తెలిపారు. ఎక్స్‌ప్రెస్‌వేపై నియమించిన కాంట్రాక్టర్‌లు, అధికారులపై చర్యలు, విచారణ నివేదికకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని కోరారు. దీనికి ఆయన బదులిచ్చారు. దేశంలోనే అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే అని, ప్రపంచంలోనే అతి తక్కువ సమయంలో నిర్మించినట్లు తెలిపారు.



పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి లోక్ సభలో సమాధానం ఇచ్చారు. దేశంలో ఏడాది కాలంలో 1.68 లక్షల మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని... ఇందులో 60 శాతం మంది యువకులే ఉన్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు విరిగినట్లు చెప్పారు. అందుకే ఈ అంశం తనకు చాలా ప్రత్యేకమైనదని అన్నారు.

ప్రజాప్రతినిధులు, మీడియా, ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గించడం సాధ్యం కాదన్నారు. జరిమానాలు ఎంత పెంచినా ప్రజలు నిబంధనలు పాటించడం లేదని వాపోయారు. రోడ్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, ప్రజలకు అవగాహన... ఈ నాలుగు ముఖ్యమైన అంశాలన్నారు. చాలామంది రెడ్ సిగ్నల్ పడితే ఆగరు... హెల్మెట్ పెట్టుకోరని వాపోయారు. నిన్న తన కళ్లముందే ఓ కారు రెడ్ సిగ్నల్‌ను క్రాస్ చేసిందన్నారు.

రూ.లక్ష కోట్ల ఖరీదుతో వేశామన్నారు. పలుచోట్ల రోడ్డు దెబ్బతిందని.. మరమ్మతులు చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయంలో నలుగురు కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులపై చర్యలు తప్పవన్నారు. నిర్ణీత సమయంలో పనులు చేయాలని కోరుకుంటున్నామని.. కాంట్రాక్ట్‌లు గడువులోగా పనులు చేయాల్సిందేనన్నారు. ఎవరితో ఏ విషయంలోనూ రాజీపడబోమన్నారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దేశంలో ఏడాది కాలంలోనే 1.68లక్షల మంది మరణించారన్నారు. ఇందులో 60శాతం యువకులే ఉన్నారని.. ఇది విచారకరమన్నారు. ప్రమాదాలను అరికట్టేందుకు సమాజం సహకరించాలన్నారు. ఏ అల్లర్లలోనూ ఇంత మంది చనిపోలేదని.. రోడ్డు ప్రమాదాల్లోనేనన్నారు. చనిపోయిన వారిలో 60శాతం మంది బాలబాలికలు ఉన్నాయన్నారు. మహారాష్ట్ర శాసన మండలిలో తాను ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో గాయపడితే నాలుగుచోట్ల ఎముకలు విరిగాయని.. ఈ పరిస్థితిని అర్థం చేసుకున్నానన్నారు. రోడ్డు భద్రత విషయంలో ఎంపీలు సైతం సహకరించాలని కోరారు.

# ట్రంప్ కేబినెట్‌లో భారత్ మూలల వారికి ప్రాధాన్యం

**వాషింగ్టన్ :** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ 300లకుపైగా ఎలక్టోరల్ ఓట్లు సాధించి ఎన్నికయ్యారు. ఆయన పార్టీ రిపబ్లికన్ కూడా యూఎస్ కాంగ్రెస్‌లో ఘన విజయం సాధించింది. యూఎస్ కాంగ్రెస్ అంటే భారత పార్లమెంటు లాంటిది. ఇందులో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటింస్, సెనెట్ ఉంటాయి. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్ అంటే లోక్‌సభ లాంటింది. సెనెట్ అంటే రాజ్య సభ లాంటింది. లోక్‌సభ లాంటి హౌస్‌ఆఫ్ రిప్రజెంటేవీస్ 300లకుపైగా గెలుచింది రిపబ్లికన్ పార్టీ. ఈ నేపథ్యంలో ట్రంప్ బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ట్రంప్ తన ప్రభుత్వంలోని కీలక పదవులను భర్తీ చేస్తున్నారు. ఇందులో భారత్‌తో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న నలుగురికి కీలక బాధ్యతలు అప్పగించారు.

**ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా?**

గుజరాత్ మూలాలు ఉన్న కశ్యప్‌ను ట్రంప్ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్‌గా భారత సంతతి అమెరికన్ అయిన కశ్యప్‌ను ఎంపిక చేశారు. ఆయన అమెరికాలో క్యాష్ పటేల్‌గా గుర్తింపు పొందారు. కాష్ పటేట్ తల్లిదండ్రులు మొదట ఉగాండడాలో ఉండేవారు. అక్కడ ఈడీ అమీన్ పాలనలో ప్రబలిన అరాచకాలను భరించలేక 1970లో అమెరికాలోని లాంగ్ ఐలాండ్‌లో స్థిరపడ్డారు. కాష్ పటేల్ 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్ సిటీలో జన్మించారు. 2005లో పేస్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా నుంచి జ్యూరిస్ డాక్టర్(టీచర్ ఆఫ్ లా) పొందారు. అనంతరం ఫ్లోరిడాలో ఎనిమిదేళ్లు పబ్లిక్ డిఫెండర్‌గా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, హత్య, మారణాయుధాలకు సంబంధించిన నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులను వాదించారు. 2014లో అమెరికా న్యాయ శాఖ జాతీయ భద్రతా విభాగంలో ట్రయల్ అటార్నీగా చేరారు. ఆ సమయంలోనే జాయింట్ స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్‌కు సేవలందించారు. 2017లో హౌస్ ఇంటెలిజెన్స్ కమిటీలో ఉగ్రవాద నిరోధక విభాగంలో సీనియర్ కౌనిసల్‌గా నియమితులయ్యారు. హౌస్ పర్మినెంట్ సెలక్ట్ కమిటీలో స్టాఫర్‌గా పనిచేశారు. ఆసమయంలోనే ట్రంప్ దృష్టిలో పడ్డారు. ఆయన బృందలో చేరారు. 2016 ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు వీలుగా రష్యా జోక్యం చేసుకుందన్న ఆరోపణలపై జరిపిన దర్యాప్తును రిపబ్లికన్ల తరఫున వ్యతిరేకించడంలో కీలకంగా వ్యవహరించారు. ట్రంప్‌పై బైడెన్ సర్కార్ తీరును



నిరసిస్తూ గవర్నమెంట్ గ్యాంగ్‌స్టర్స్ అనే పుస్తకాన్ని ట్రంప్ సింహంగా చిత్రీకరించి ద ప్లాట్ ఎగైనెస్ట్ ద కింగ్ అనే పుస్తకాన్ని రాశారు. ట్రంప్ గత ఎన్నికల్లో ఓడిపోయినా ఆయనతోనే ఉన్నారు.

**డోజ్ కో చైర్మన్‌గా రామస్వామి..**

భారతీయ సంతతికి చెందిన వ్యక్తి వివేక్ రామస్వామి. తమిళనాకుడు చెందిన ఈయన అమెరికన్ వ్యాపారవేత్త, రచయిత, మరియు రాజకీయ వ్యక్తి. అతడు 1985లో అమెరికాలో జన్మించాడు, కానీ ఆయన భారతీయ వంశానుబంధం కలిగి ఉంటారు. ఆయన తల్లిదండ్రులు భారతదేశం నుండి అమెరికా వచ్చినవారు. వివేక్ రామస్వామి రావుట్ సైన్సెస్ అనే జీవవైవిధ్య మరియు బయోఫార్మస్యూటికల్ సంస్థను స్థాపించారు, ఇది వైద్య పరిశోధన మరియు ఔషధాల అభివృద్ధిలో నిపుణమైన సంస్థ. అంతేకాక, ఆయన 2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల పరమార్థి కోసం తన పేరును ముందుకు పెట్టాడు. వేక్, ఇన్‌క్ అనే పుస్తకాలు రాశాడు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీలో అధ్యక్ష అభ్యర్థిగా పోటీ పడ్డారు. అయితే హిందువు అయిన వివేక్‌కు రిపబ్లికన్లు మద్దతు ఇవ్వలేదు. దీంతో ఆయన పోటీ నుంచి తప్పుకుని ట్రంప్‌కు మద్దతు ఇచ్చారు. దీంతో ఉపాధ్యక్షుడు అవుతారని భావించారు. కానీ ఆ పదవి రాకపోయినా కీలకమైన కొత్త పోస్టును సృష్టించి ఆ బాధ్యతను ప్రపంచ కుబేరడు ఎలాన్ మస్క్‌తో కలిసి అప్పగించారు. డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ(డోజ్) కో చైర్మన్‌గా నియమించారు. కొత్త ప్రభుత్వంలో డోజ్ చాలా కీలకం. ప్రభుత్వ వృథాను ఇది నియత్రిస్తుంది.

**డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్..**

తులసి గబ్బార్డ్ అమెరికన్ రాజకీయ నాయకురాలు. ఈమెకు భారతీయురాలు కాదు. కానీ, ఈమె తల్లిదండ్రులు హిందూ మతం స్వీకరించారు. అందుకే ఆమెకు తులసీ అని పేరు పెట్టారు. హవాయ్ రాష్ట్రం నుండి అమెరికా ప్రతినిధి సభకు ఎన్నికైనవారు. ఆమె 1981లో అమెరికాలో జన్మించారు. తులసి గబ్బార్డ్‌ను ప్రత్యేకంగా ఆమె రాజకీయ ప్రయాణం, మరియు అమెరికాలోని వైవిధ్యమైన సమాజాల పట్ల ఆమె దృష్టితో గుర్తిస్తారు. తులసి గబ్బార్డ్ 2013 నుండి 2021 వరకు అమెరికా హౌస్ ఆఫ్ రెప్రజెంటేటివ్ (ప్రతినిధి సభ) సభ్యురాలిగా పనిచేశారు. తాజాగా మరోమారు ఎన్నికయ్యారు. ఆమె డెమోక్రటిక్ పార్టీకి చెందినవారు కాగా, తన రాజకీయ మార్గదర్శకతలో కొన్ని విశేషమైన ఆలోచనలు మరియు మార్గాలను ప్రదర్శించారు. ముఖ్యంగా, ఆమె విదేశాంగ విధానాలు మరియు సామాజిక సమస్యలపై తన స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అయితే ఎన్నిల ముందు డెమొక్రటిక్ పార్టీని వీడి ట్రంప్‌కు మద్దతు తెలిపారు. దీంతో ట్రంప్ ఇప్పుడు డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటలిజెన్స్‌గా నియమించారు.

**ఉపాధ్యక్షుడు..**

అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈయన కూడా భారతీయుడు కాదు. కానీ, భారత సంతతికి చెందిన చిలుకూరి ఉష భర్త, ఆమె ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు. వివేక్ రామస్వామి, చిలుకూరి ఉశ, జేడీ వాన్స్ అక్కడ ఒకే యూనివర్సిటీలో లా చేశారు. ఈ మసయంలోనే వీరు పరిచయం. ఉష, జేడీ వాన్స్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వాన్స్ దిగువ మధ్య తరగతికి చెందిన వ్యక్తి. ఇతను రచయిత. జేడీ వాన్స్ పూర్తి పేరు జేమ్స్ డ్యాన్ వాన్స్ 1984లో అమెరికాలో జన్మించాడు. హిల్‌బిల్లీ ఈగల్లీ అనే పుస్తకంతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాడు. ఈ పుస్తకం, వాణిజ్యంగా విజయవంతంగా ఉన్నప్పటికీ, వాడు తన వృద్ధి చెందిన ఆప్లిచినా ప్రాంతంలోని తన అనుభవాలను మరియు సామాజిక. ఆర్థిక పరిస్థితులను వివరించాడు. ఈ పుస్తకం ఆధారంగా 2020లో ఒక సినిమా కూడా రూపొందించబడింది. వాన్స్ 2022లో ఒహియో రాష్ట్రం నుండి సెనెటరాగా పోటీ చేసి గెలిచారు. అతను రిపబ్లికన్ పార్టీ సభ్యుడిగా పనిచేస్తున్నాడు. అనూహ్యంగా రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యాడు.

# డేంజర్‌లో ముల్లాపెరియార్ డామ్

**తిరువనంతపురం :** సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాలు ఉంటే.. అక్కడ గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. పంటలు బాగా పండుతాయి. సాగు, తాగునీటికి కొరత ఉండదు. కానీ, మన దేశంలోని ఓ డ్యామ్ ఇప్పుడు లక్షల మందిని భయపెడుతోంది. ఎప్పుడు కూలుతుందో అని ప్రజలు భయం భయంగా జీవనం సాగిస్తున్నారు. ఇరు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదం కారణంగా ప్రమాదం జరుగకుండా నివారించే చర్యలపై నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆ ప్రాజెక్టే.. కేరళలో ఉన్న 130 ఏళ్ల చరిత్ర ఉన్న ముల్ల పెరియార్ డ్యాం. పురాతన డ్యాం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. భారీ వర్షాలు కురిసినప్పుడు సమీప గ్రామాలు, పట్టణాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ప్రస్తుతం తమిళనాడులో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మరోసారి ముల్ల పెరియార్ డ్యామ్‌పై చర్చ జరుగుతోంది. ఈ డ్యామ్ బద్ధలైతే ఐదు జిల్లాల్లో ఊహకందని నష్టం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. 4.5 లక్షల మంది ప్రజలతోపాటు, వారి ఆస్తులను మింగేస్తుంది. అని ఆనకట్ట భద్రతను పరిశీలిస్తున్న నిపుణులే హెచ్చరిస్తున్నారు. తమిళనాడులో ఉన్న పెరియార్ నదిపై 1880లో అప్పటి బ్రిటిస్ ప్రభుత్వం మద్రాసు ప్రెసిడెన్సీలో అధికారంలో ఉన్న ట్రావెన్ కోసం సంస్థానానికి అధిక వ్యవయంతో నిర్మించిన ముల్ల పెరియార్ డ్యామ్ 1895 లో పని ప్రారంభించింది. నిర్మాణంలో ఉపయోగించిన మోర్టార్ ఈ రికీ డ్యామ్‌లో 8,100 ఎకరాల్లో సుర్ఖీ, సున్నపురాయి మిశ్రమంగా ఉంది. డ్యామ్‌పై వివాదం మిలియన్ల మంది ప్రజల జీవితాలను ప్రమాదంలో పడేసే చెత్త రాజకీయంగా దిగజారింది. ఆనకట్ట



పెరియార్ నదిపై నిర్మించబడింది, ఇది అంతర్ రాష్ట్ర నది కాదు. కొత్త డ్యామ్ నిర్మాణం కోసం ముందుకు వెళ్లేందుకు కేరళ ప్రభుత్వానికి తమిళనాడు నుంచి ఎలాంటి గ్రీన్ సిగ్నల్ అవసరం లేదు. ఇక డ్యామ భద్రతపై అధ్యనం చేసిన ప్రముఖ హైడ్రాలజిస్ట్, ఢిల్లీలోని ఐఐటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపత ప్రొఫెసర్ ఎకే.గోసైన్ భారీ వర్షాలుకురిస్తే డ్యాం కూలిపోవడం ఖాయమని తెలిపారు. ఇదిలా ఉంటే ముల్ల పెరియార్ డ్యామ్ తమిళనాడులో ఐదు జిల్లాలకు తాగునీటి సరఫరా, సాగునీటి సరఫరా చేస్తుంది. విద్యుత్ ఉత్పత్తి అవసాల కోసం పూర్తిగా ముల్లు పెరియార్ డ్యామ్‌పై ఆధారపడి జీవిస్తోంది. రామనాథపురం, తేని, దిండిగల్, శివగంగ, మధురై జిల్లాలు ఈ డ్యామ్ నుంచి పూర్తిగా నీటిపై ఆధారపడి ఉన్నాయి. మొత్తం పరీవాహక ప్రాంత, డ్యామ్ మొత్తం కేరళకు చెందిన భూమిలో నిర్మించింది. బ్రిటిష్ ఇంజినీర్ అయిన జాన్ పెన్నిక్యూక్ తన ఇంటి నిధులతో డ్యామ్ నిర్మిచాడని తమిళనాడుకు చెందిన ప్రభుత్వం వాదించినా కొత్త డ్యామ్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలో ఉన్నారు.

## పీఎస్ఎల్వీ సీ-59 సూపర్ సక్సెస్



పీఎస్ఎల్వి సి-59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. శ్రీహరి కోట నుంచి ఇస్రో చేసిన ఈ రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్‌గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. వాస్తవానికి బుధవారం సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని గురువారానికి వాయిదా వేశారు. గురువారం సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్‌ను ప్రయోగించింది. పీఎస్ఎల్వీ సి-59 ద్వారా మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. యూరోపియన్ స్పేష్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించంది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యంలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. భవిష్యత్తులో కృత్రిమ సూర్యుడిని సృష్టించడం వంటి ప్రయోగాలకు కూడా ఈ ఉపగ్రహాలు కీలకం కానున్నాయి.

**శాస్త్రవేత్తలను అభినందించిన ఇస్రో చైర్మన్**

ఈ ప్రయోగం సక్సెస్ అయిన నేపథ్యంలో, ఇస్రో చైర్మన్ డాక్టర్ సోమనాథ్ శాస్త్రవేత్తలను అభినందించారు. సూర్యుడి బాహ్య వాతావరణం కరోనాపై ప్రోబా ఉపగ్రహాలు చేపట్టే ప్రయోగాలకు శుభాకాంక్షలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. ఎన్ఎస్ఐఎల్ భాగస్వామ్యంతో ఈ ప్రయోగం చేపట్టామని తెలిపారు. పీఎస్ఎల్వీ రాకెట్ సామర్థ్యానికి ఈ ప్రయోగం గీటురాయిలా నిలుస్తుందని ఇస్రో ఓ ప్రకటనలో పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష ఆవిష్కరణల రంగంలో భారత్ కీలక పాత్ర ఈ ప్రయోగం ద్వారా స్పష్టమైందని వివరించింది.

## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం



మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఫడ్నవీస్‌తోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం ప్రమాణం చేశారు. వారితో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. ముంబయిలోని ఆజాద్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, శివరాజ్‌సింగ్ చౌహాన్, రాందాస్ అథవాలే, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీశ్ కుమార్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. అలాగే, వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ, మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్-అంజలి దంపతులు, బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, రణ్‌బీర్ కపూర్, రణ్‌వీర్‌సింగ్ సహా ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవలే జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయం సాధించింది. కూటమిలోని బీజేపీకి 132 సీట్లతో అధిపెద్ద పార్టీగా అవతరించింది. షిండే శివసేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. దేవేంద్ర ఫడ్నవీస్ తండ్రి గంగాధర్ ఫడ్నవీస్ జనసంఘ్, బీజేపీలో చురుగ్గా పని చేశారు. 1989లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించిన ఫడ్నవీస్ 22 ఏండ్ల వయసులోనే నాగ్‌పూర్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 1997లో 27ఏండ్లకే మేయర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1999 నుంచి వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన ఆయన.. 2014లో మొదటిసారి మహారాష్ట్ర సీఎంగా ఎన్నికయ్యారు. 2019 నవంబర్ 23న రెండోసారి సీఎంగా ప్రమాణం చేశారు. అయితే, సరిపడా శాసనసభ్యుల బలం లేకపోవడంతో మూడు రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. 2022 జూన్‌లో శివసేనలో షిండే తిరుగుబాటు చేసి సీఎం సీఎంగా బాధ్యతలు చేపట్టారు. షిండే కేబినెట్‌లో ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.

## షిండే శకం ముగిసింది...

## ఆయన ఇక ముఖ్యమంత్రి కాలేరు

**బీజేపీ ఇన్నాళ్లూ ఆయనను ఉపయోగించుకుందన్న రౌత్**

**అవసరమైతే షిండే పార్టీని విచ్ఛిన్నం చేయగలదని వ్యాఖ్యలు**

**మహాయుతిలో ఏదో జరుగుతోంది... రేపైనా బయటకొస్తుందన్న రౌత్**

ఏక్‌నాథ్ షిండే శకం ముగిసిందని, ఇక ఆయన ఎప్పటికీ ముఖ్యమంత్రి కాలేరని శివసేన (యూబీటీ) వర్గం నేత సంజయ్ రౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ ఇన్నాళ్లూ షిండేను ఉపయోగించుకుందని, ఇప్పుడు పక్కకు పెట్టిందని ఆరోపించారు. ఇప్పుడు బీజేపీకీ ఆయన అవసరం కూడా లేదన్నారు.



అవసరమైతే షిండే పార్టీని కూడా విచ్ఛిన్నం చేయగలదన్నారు. ఇది ప్రధాని మోదీ రాజకీయ వ్యూహం అని విమర్శించారు. బీజేపీతో ఎవరైతే కలిసి పని చేస్తారో వారిని క్లోజ్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ మెజార్టీ సీట్లు గెలుచుకుందని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు వారికి 15 రోజుల సమయం పట్టిందన్నారు. అంటే, మహాయుతిలో ఏదో జరుగుతోందని అర్థం చేసుకోవచ్చన్నారు. ఏం జరుగుతుందనేది రేపైనా వెలుగు చూస్తుందన్నారు. మహాయుతి కూటమి నేతలు మహారాష్ట్ర కోసమో... దేశం కోసమో పని చేయడం లేదన్నారు. వారు స్వార్థ రాజకీయాల కోసం, అధికారం కోసం ఒక్కటయ్యారన్నారు. కాగా, ఈరోజు సాయంత్రం దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.